నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 16, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు






# శివోహం

## శివ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

2లో

**మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి**

**ఛాయా సోమేశ్వరాలయాన్ని యునెస్కో గుర్తించేలా కృషి చేస్తానని మంత్రి వెంకట్ రెడ్డి హామీ**

**రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి**

**మేళ్లచెరువు శివాలయంలో అభిషేకంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్**

**ఆలయాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్**

**శివాలయాలకు పోటెత్తిన భక్తులు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు వేకువ జామున తలంటు స్థానాలను ఆచరించి శివాలయాలను సందర్శించారు. ఆలయాల్లో అభిషేకాలను నిర్వహించగా భక్తులు పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. శివుడు అభిషేక ప్రియుడు. లింగాకారంగా ఉద్భవించిన రోజు. శివపార్వతుల కళ్యాణాన్ని వైభవపేతంగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శివపార్వతుల కళ్యాణం జరిగింది. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొందరు భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగారం ఉన్నారు. శివాలయాలు భక్తులతో కిక్కిరి సాయి. ఉదయం నుండే భక్తులు ఆలయాలకు వెళ్లడం ప్రారంభించారు. నది స్థానాలను ఆచరించారు. కళ్యాణాన్ని తిలకించి నీలకంఠుడి అనుగ్రహాన్ని పొందారు.

### అంగరంగ వైభవంగా

# యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

18 నుంచి 28 వరకు మహోత్సవం

భక్తులకు విశేష ఏర్పాట్లు

కీలక రోజులకు కట్టుదిట్టమైన భద్రత

100 మంది రుత్వికులతో ప్రత్యేక యజ్ఞాలు.. బంగారు వాహన సేవలతో భక్తులకు కనువిందు

ఈవో భవాని శంకర్

2లో

యాదాద్రి భువనగిరి బ్యూరో

ప్రభాతవార్త: ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట నరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 18 నుంచి 28 వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్స వాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ఈవో భవాని శంకర్ వెల్లడించారు.



# జాతీయ రహదారిపై బైక్ రైడర్ దుర్మరణం



3లో

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : వారంతా హైప్ రేడ్ బైక్ రైడర్స్ ఓ గ్రూపుగా ఉంటూ తరచుగా పలు రకాల ఈవెంట్స్ తో పాటు సరదాగా తమ అభిరుచికి అనుగుణంగా సెలవు రోజులలో దూర ప్రాంతాలకు బైక్ రైడింగ్ వెళుతుంటారు. ఈ క్రమంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని 65వ నెంబరు జాతీయ యాహదారిపై ఆదివారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఓ బైక్ రైడర్ మృతి చెందాడు.



# నేడే మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక..

2లో

**కార్పొరేటర్స్, కౌన్సిలర్స్ ప్రమాణ స్వీకారం ఎన్నికలకు ఏర్పాట్లు చేసిన అధికారులు.. క్యాంపుల నుండి నేరుగా ఎన్నికకు హాజరు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్ మేయర్, ఉప మేయర్, 17 మున్సిపాలిటీల చైర్ పర్సన్స్, వైస్ చైర్ పర్సన్స్ ఎన్నిక నేడు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్లు, మున్సిపాలిటీల పరిధిలో కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు ఆయా మున్సిపాలిటీల పరిధిలో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం మే డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికల కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సమగ్ర ఏర్పాట్లపై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నిక శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహి ంచేలా చర్చించారు.

# నేడే మేయర్, చైర్ పర్సన్ల ఎన్నిక

**కార్పొరేటర్స్, కౌన్సిలర్స్ ప్రమాణ స్వీకారం ఎన్నికలకు ఏర్పాట్లు చేసిన అధికారులు.. క్యాంపుల నుండి నేరుగా ఎన్నికకు హాజరు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్ మేయర్, ఉప మేయర్, 17 మున్సిపాలిటీల చైర్ పర్సన్స్, వైస్ చైర్ పర్సన్స్ ఎన్నిక నేడు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్లు, మున్సిపాలిటీల పరిధిలో కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు ఆయా మున్సిపాలిటీల పరిధిలో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం మే డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికల కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సమగ్ర ఏర్పాట్లపై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నిక శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేలా చర్చించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీలు చండూరు, మోత్కూరు, కోదాడ, పోచంపల్లి, చిట్యాల, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, ఆలేరు, నేరేడుచర్ల, తిరుమలగిరి, భువనగిరి, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, దేవరకొండ, హుజూర్నగర్, సూర్యాపేట మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలు , ప్రమాణ స్వీకారం జరగనుంది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. కార్పొరేటర్లు, కౌన్సిలర్లు తోపాటు ఎక్స్ అఫీషియో సభ్యులు పార్టీల అధ్యక్షులకు సమాచారం ఇవ్వాలని నిర్దేశించారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నిక నిర్వహించాలని సూచించారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు ఎన్నికల అధికారులు పోలీస్ కమిషనర్లు సూపరిండెండెంట్లు చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియ అంతా వీడియో చిత్రీకరణ చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్, లేదా ఆయన నియమించిన గెజిటెడ్ అధికారి ఎన్నికలను నిర్వహిస్తారు. సమావేశ మందిరములో వేదికపై ఎన్నికల అధికారి పరిశీలకుడు కూర్చోవాలి. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, ఎక్స్ అఫీషియో సభ్యులకు ప్రత్యేక విభాగం కేటాయిస్తారు. గుర్తింపు పొందిన జాతీయ రాష్ట్ర పార్టీల సభ్యులకు విడివిడిగా స్థలాలు కేటాయిస్తారు. రిజిస్టర్డ్ పార్టీల సభ్యులు స్వతంత్ర అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తారు. ప్రతి గ్రూపు ముందు ఒక డిస్ప్లే బోర్డు ఉంటుంది. దీని ప్రకారంగా ఎవరు ఎక్కడ కూర్చున్నారు స్పష్టంగా తెలుస్తుంది. పటిష్టమైన భద్రత నడుమ ఎన్నికలు జరుగుతాయి. సభ్యులను క్యాంపులో, రహస్య ప్రాంతాల్లో నిర్బంధించినట్లు సమాచారం తెలిస్తే విచారణ చేసి వారిని విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ పురపాలక చట్టం 2019 లోని సెక్షన్ 20(1) ప్రకారం ప్రతి కార్పొరేషన్ కు ఒక మేయర్ ఉప మేయర్ ప్రతి పురపాలక సంఘానికి ఒక చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ మాత్రమే ఉండాలి. నేరుగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు మాత్రమే ఈ పదవులకు పోటీ చేసేందుకు అర్హులు. కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తగిన భద్రత కల్పించాలి. ముందుగా మేయర్, చైర్ పర్సన్ ఎన్నిక పూర్తి చేసిన తర్వాత డిప్యూటీ మేయర్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక చేయాలి. చేతులెత్తే విధానంలో మేయర్, డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ జరుగుతుంది. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు వస్తే లాటరీ పద్ధతి ద్వారా విజేతను నిర్ణయిస్తారు. ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఇప్పటికే చాలా చోట్ల కౌన్సిలర్లు క్యాంప్ రాజకీయాల్లో ఉన్నారు. నేడు నేరుగా ఎన్నికకు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పలుచోట్ల చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ అభ్యర్థుల పేర్లు ఖరారు కాలేదు. నల్లగొండ కార్పొరేషన్ లో కాంగ్రెస్, 16 మున్సిపాలిటీలలో కాంగ్రెస్, తిరుమలగిరి మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి గెలుపొందిన సంగతి తెలిసిందే. క్యాంపు రాజకీయాల్లోనే చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరు అనేది నిర్ణయించుకొని అక్కడనుండి నేరుగా ఎన్నికకు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా కాంగ్రెస్ అభ్యర్థి మొరిశెట్టి నివేదిత లక్షాధిని ప్రకటించిన సంగతి తెలిసిందే. వైస్ చైర్మన్ ఎవరు అనేది నేడు తేలనుంది. కోదాడ మున్సిపాలిటీకి నలుగురు పోటీ పడుతున్నారు. ఎవరనేది స్పష్టత లేకపోవడంతో తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తిరుమలగిరి మున్సిపాలిటీలో బిఆర్ ఎస్ పార్టీ ముందుగానే సంకేపల్లి రఘునందన్ రెడ్డి పేరును చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించింది. ఆయనను చైర్మన్గా ఎన్నుకునే అవకాశం లేకపోలేదు. వైస్ చైర్మన్ విషయమై స్పష్టత లేదు. నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ పదవికి కొనతం చిన వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి పోటీ పడుతున్నారు. వైస్ చైర్మన్ పై స్పష్టత రావాల్సి ఉంది. హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ పదవిని తన్నీరు మల్లికార్జునరావు దొంతగాని శ్రీనివాస్ ఆశిస్తున్నారు. వైస్ చైర్మన్ పదవి కోసం కోతి సంపత్ రెడ్డి పోటీ పడుతున్నారు. నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్ పర్సన్, చైర్ పర్సన్ ఎవరు అనేది ప్రకటించే అవకాశం ఉంది. నల్లగొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సూర్యాపేట జిల్లాలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, అధికార పార్టీ శాసనసభ్యులు, జిల్లా పార్టీల అధ్యక్షులు చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎంపిక విషయంలో కౌన్సిలర్లు నడుమ ఏకాభిప్రాయము కుదిరేలా కృషి చేస్తున్నారు. నేడు జరిగే ఎన్నికల్లో పూర్తిస్థాయి స్పష్టత వస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో అధికారులు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు.



## అంగరంగ వైభవంగా యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

**18 నుంచి 28 వరకు మహోత్సవం**

**భక్తులకు విశేష ఏర్పాట్లు**

**కీలక రోజులకు కట్టుదిట్టమైన భద్రత**

**100 మంది రుత్వికులతో ప్రత్యేక యజ్ఞాలు**

**బంగారు వాహన సేవలతో భక్తులకు కనువిందు : ఈవో భవాని శంకర్**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:
ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 18 నుంచి 28 వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ఈవో భవాని శంకర్ వెల్లడించారు. ఆదివారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈసారి బ్రహ్మోత్సవాలను మరింత వైభవంగా, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించేలా నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వస్తివాచనంతో ప్రారంభం , శృంగార డోలోత్సవంతో ముగింపు..ఈ నెల 18వ తేదీ ఉదయం 11:30 గంటలకు స్వస్తివాచనంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై, 28వ తేదీ సాయంత్రం శృంగార డోలోత్సవంతో ఘనంగా ముగియనున్నట్లు ఈవో తెలిపారు. ముఖ్యంగా 24న ఎదుర్కోలు, 25న అమ్మవారి కళ్యాణ మహోత్సవం, 26న స్వామివారి దివ్య విమాన రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

**కీలక రోజులకు ప్రత్యేక భద్రత ..**

ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పోలీస్ శాఖతో సమన్వయం చేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, వైద్య శిబిరాలు, పార్కింగ్, క్యూలైన్లు వంటి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. బంగారు వాహన సేవలు ప్రత్యేక ఆకర్షణ.. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా అశ్వవాహన సేవ, హనుమంత వాహన సేవ, గజవాహన సేవ, గరుడవాహన సేవలను బంగారు వాహనాలపై నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచాలు తెలిపారు. దశావతారాల అలంకరణతో స్వామి అమ్మవార్లు తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు చెప్పారు.

**100 మంది రుత్వికులతో ప్రత్యేక పూజలు ,ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరణ...**

బ్రహ్మోత్సవాల సందర్భంగా రామాయణం, మహాభారతం, భాగవతం, సుదర్శన కవచం, మూలమంత్ర జపాలు నిర్వహించేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి సుమారు 100 మంది రుత్వికులను ఆహ్వానించినట్లు తెలిపారు. వారికి ఉచిత భోజనం, వసతి, ప్రత్యేక గదులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించేందుకు టెండర్లు పూర్తి చేసి పనులు వేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. . వర్షం కారణంగా విమాన రథోత్సవం సమయ మార్పు.. 26వ తేదీ సాయంత్రం వర్షం ఉండటంతో స్వామివారిని సాయంత్రం 7 గంటలకు ప్రజల్లో అధిష్టింపజేసి, యధావిధిగా రాత్రి 9 గంటలకు రథోత్సవం ప్రారంభమవుతుందని ఈవో వివరించారు.

## శివ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు వేకువ జామున తలంటు స్థానాలను ఆచరించి శివాలయాలను సందర్శించారు. ఆలయాల్లో అభిషేకాలను నిర్వహించగా భక్తులు పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. శివుడు అభిషేక ప్రియుడు. లింగాకారంగా ఉద్భవించిన రోజు. శివపార్వతుల కళ్యాణాన్ని వైభవపేతంగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శివపార్వతుల కళ్యాణం జరిగింది. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొందరు భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగారం ఉన్నారు. శివాలయాలు భక్తులతో కిక్కిరి సాయి. ఉదయం నుండే భక్తులు ఆలయాలకు వెళ్లడం ప్రారంభించారు. నది స్థానాలను ఆచరించారు. కళ్యాణాన్ని తిలకించి నీలకంఠుడి అనుగ్రహాన్ని పొందారు. నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ, నకిరేకల్, భువనగిరి, యాదగిరిగుట్ట, కోదాడ, హుజూర్నగర్ తదితర పట్టణాలలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. మహాశివరాత్రి ఎంతో ప్రాశస్థను సంతరించుకోవడంతో భక్తులు కూడా నిష్టతో పూజా కార్యక్రమాల్లో స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తి పారవశాన్ని చాటుకున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని చారిత్రాత్మక పచ్చల, ఛాయా సోమేశ్వరాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు అందజేశారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ ఆలయము ఆధ్యాత్మికంగా పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. ఛాయా సోమేశ్వరాలయము యునెస్కో గుర్తిస్తే ఎన్నో నిధులు వస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారసత్వ సంపదగా గుర్తించే విధంగా కృషి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. 11, 12 శతాబ్దంలో చోళులు ఈ ఛాయా సోమేశ్వరాలయాన్ని నిర్మించారన్నారు. గర్భగుడిలో శివలింగం మీద రోజంతా ఒక స్తంభం నీడ నిరంతరంగా పడటం మహా అద్భుతం అన్నారు. యునెస్కో జాబితాలో చేరడం దేవాలయ విశిష్టత ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. అంతర్జాతీయ మాధ్యమాలలో విస్తృత ప్రచారము జరుగుతుందన్నారు. ఆలయ గోడలపై అద్భుత శిల్పకళ ఉందన్నారు. పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. దక్షిణ కాశీగా వీరాజిల్లుతున్న మేళ్లచెరువు శ్రేష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులపాటు వేడుకలు జరుగుతాయి. శ్రీ స్వయం శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. బిల్వార్చనలు, హారతులు విశేష పూజా కార్యక్రమాలను కనుల పండుగగా నిర్వహించారు. పుణ్యాహవాచనం చండీశ్వర పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలతో తులతూగాలని ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండాలని ఆలయ అర్చకులు వేద పండితులు సంకల్ప పఠనం చేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మేళ్లచెరువు ఆలయంలో తొలి అభిషేకంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి పంటలు పుష్కలంగా లభించాలని వర్షాలు మంచిగా కురిసి అన్ని ప్రాజెక్టులు జలాశయాలు నిండాలని అన్నారు. పంటలు అధిక దిగుబడి సాధించాలని రాష్ట్రము పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని శివపార్వతులను ప్రార్థించినట్లు మొత్తం తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. యాదగిరిగుట్ట లో కూడా మహాశివరాత్రి వేడుకలు అంబరా న్ని అంటాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని శివాలయాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు మహాశివరాత్రి సందర్భంగా పూజల్లో పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలను ముగించారు.

## యాదగిరిగుట్ట శివాలయంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవం



యాదాద్రి భువనగిరిబ్యూరో ప్రభాతవార్త: యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధీనంలోని శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే వేలాదిగా తరలివచ్చిన భక్తులతో శివాలయం సందడిగా మారింది. ఉదయం నుంచే భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని పాలు, పెరుగు, తేనె, చందనం తదితర పవిత్ర ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు స్వామివారిని వివిధ రకాల పుష్పమాలికలతో అలంకరించి, ధూప దీప నైవేద్యాలతో షోడశోపచార పూజలు నిర్వహిస్తూ తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం “ఓం నమశ్శివాయ“ నామస్మరణతో మార్మోగింది. సాయంత్రం లింగోద్భవ కాలంలో ఆలయంలోని స్పటిక లింగానికి మహాన్యాస పూర్వకంగా నమకం, చమకం పారాయణాలతో ఏకాదశ రుద్రాభిషేకం, షోడశ బిల్వార్చన, ఏకాదశ బిల్వార్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు తమ కుటుంబ సౌఖ్యం, ఆయురారోగ్యాలు, సంతానాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి కలగాలని స్వామివారిని ప్రార్థించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టారు. దర్శనం కోసం వచ్చిన భక్తులకు తాగునీరు, ప్రసాదం, క్యూ లైన్ల నిర్వహణ వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పురోహితులు సత్యనారాయణ శర్మ సిద్ధాంతి, నాగరాజు శర్మ, శ్రీధర్ శర్మ, ఆలయ అధికారులు నటరాజు, సీతారామాచార్యులు తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా యాదగిరిగుట్ట శివాలయం భక్తులతో కళకళలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# జాతీయ రహదారిపై బైక్ రైడర్ దుర్మరణం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :





వారంతా హైప్ రేడ్ బైక్ రైడర్స్ ఓ గ్రూపుగా ఉంటూ తరచుగా పలు రకాల ఈవెంట్స్ తో పాటు సరదాగా తమ అభిరుచికి అనుగుణంగా సెలవు రోజులలో దూర ప్రాంతాలకు బైక్ రైడింగ్ వెళుతుంటారు. ఈ క్రమంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని 65వ నెంబరు జాతీయ యాహదారిపై ఆదివారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఓ బైక్ రైడర్ మృతి చెందాడు. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్ కు చెందిన చదురుప్పల రితీష్ రెడ్డి(40) ఏపీలోని బాపట్లలో హార్లే డెవిడ్సన్ మోటార్స్ ఆధ్వర్యంతో నిర్వహించిన ఈవెంట్స్ కు గత రెండు రోజుల క్రితం హైద్రాబాద్ లోని బైక్ రైడర్స్ గ్రూపులోని ముప్పై రెండు మందితో కలిసి వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో హైద్రాబాద్ వైపుకు వెళుతూ ఆదివారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని 7 హోటల్స్ సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం రితీష్ రెడ్డి ప్రయాణిస్తున్న బైక్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ అదుపుతప్పి జాతీయ రహదారి రోడ్డు నుండి ప్రక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్ళాడు. ఈ క్రమంలో రితీష్ రెడ్డి తలకు శరీరానికి తీవ్ర గాయాలయ్యి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నల్లగొండలోని ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు రోహిత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన రితీష్ రెడ్డి రూ. 25 లక్షల విలువ గల బీఎండబ్ల్యూ బైక్ పై ప్రయాణిస్తున్నాడు. హెల్మెట్ ధరించడంతో పాటు అత్యంత సేఫ్టీ ఫీచర్స్ కలిగిన బైక్‌పై ప్రయాణించి నప్పటికీ ప్రమాదం నుండి తన ప్రాణాలను తప్పించుకోలేక పోయాడు. వాహన దారులుట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ నియమిత వేగంతో ప్రయాణించాలని చిట్యాల పోలీసులు పేర్కొన్నారు.



# పరమశివుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి

### ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 15** నకిరేకల్ శివాలయంలో పరమ పవిత్ర మైన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని నకిరేకల్ పట్టణం లోని శివా లయంలో వైభవంగా నిర్వహించిన స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్స వం లో భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .ఈ సందర్భంగా పరమేశ్వరుని సన్నిధిలో నిలిచి, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ పరమశివుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు. ఓం నమఃశివాయ జపాలతో మారుమోగిన ఆలయ ప్రాంగణంలో స్వామి వారి ఆశీస్సులు అందుకుని, భక్తులతో కలిసి హారతులు సమర్పించి దైవానుగ్రహం కోరుకున్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు.



# చెరువు గట్టులో ప్రత్యేక పూజలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 15**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్థానిక నాయకులతో కలిసి శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, దాసరిగూడెం సర్పంచ్ ఉప్పల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, మల్ల శంకర్, చీర లింగయ్య, కూకుట్ల గణేష్, గౌరదేవి లక్ష్మయ్య, మందుల నర్సింహా, వున్నమ్మ రాజు వెంకన్న, మీట్టే శంకర్ రెడ్డి, వార్డు మెంబర్ కూకుట్ల శ్రీకాంత్, యువజన నాయ కులు గదారి శంకర్, గౌరేదేవి రాజు ఒంటెపాక శివ, ఒంటెపాక శేఖర్, వనం సతీష్, కట్ట సాయి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంఐఎం పార్టీలో చేరిన ఇండిపెండెంట్ కార్పొరేటర్

### సొంతగూటికి చేరిన గౌసియా బేగం మోయినా

**నల్లగొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని 26వ వార్డు డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ గౌసియా బేగం మొయినా అధికారికంగా తి.లీ.లీ పార్టీలో చేరారు. నల్లగొండ ఉమ్మడి ఏఐఎంఐఎం పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ సయ్యద్ అలీమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏఐఎంఐఎం పార్టీలో చేరారు. పార్టీ జాతీయాధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ చేతుల మీదుగా కండువా వేసి ఐఎంఐఎం పార్టీలో ఆహ్వానించారు. మొదట ఎంఐఎం టికెట్ ఆశించిన గౌసియా బేగం మొయినా టికెట్ దక్కకపోవడంతో ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగి ప్రధాన పార్టీలకు షాక్ ఇచ్చి 107 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పుడు అధికారికంగా ఎంఐఎం జెండా ఎగరేయడంతో నల్లగొండ కార్పొరేషన్‌లో ఎంఐఎం బలం రెండునుంచి మూడు స్థానాలకు పెరిగినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేచినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కార్యక్రమంలో ఏఐఎంఐఎం ఎమ్మెల్సీ రియాజుల్ ఎఫ్ ఎన్ డి, ఏఐఎంఐఎం సీనియర్ నాయకులు అమీర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# రాయిపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరి మృతి - మరొకరి పరిస్థితి విషమం

### మోత్కూరు-రాయగిరి ప్రధాన రహదారిపై ఘటన





**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులో మోత్కూరు-రాయగిరి ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు , స్థానికుల వివరాల ప్రకారం, ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు రాయిపల్లి గ్రామ శివారుకు చేరుకోగానే వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో సూర్యాపేట జిల్లా తొండ తిరుమలగిరి మండలం కత్తుల వెంకన్న తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. అదే ప్రమాదంలో మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకల్ మండలం చక్రపుర లక్ష్మీపల్లె గ్రామానికి చెందిన కొండూరు రాజు తీవ్రంగా గాయపడ్డారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదానికి వాహనం అధిక వేగం, రోడ్డు పరిస్థితులు లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. స్థానిక ప్రజలు మోత్కూరు-రాయగిరి ప్రధాన రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఇండిపెండెంట్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్

**నల్గొండ, ఫిబ్రవరి 15,ప్రభాత వార్త:**



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ నుంచి గెలుపొందిన పాలకూరి సుమలత సంతోష్ ఈరోజు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండలోని పచ్చల సోమేశ్వరాలయానికి రాగా రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు జూలకంటి ఇంద్రారెడ్డి, ఇటీవల 11 డివిజన్ నుంచి గెలుపొందిన పాలకూరి సుమలత సంతోష్ మంత్రిని కలిశారు. రేపు జరిగే మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు వారు మంత్రికి తెలిపారు. వార్డు అభివృద్ధికి కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం పట్ల ఈ సందర్భంగా కార్పొరేటర్ ను ను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి ఇంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

# కోదాడ చైర్మన్ గిరి పై ఉత్కంఠ

**బరిలో ఐదుగురు ఆశావహులు...!**
**వైస్ చైర్మన్ పదవి ఎంపికపై అదే పరిస్థితి...!!**
**కౌన్సిలర్ల అభిప్రాయాలు తెలుసుకున్న మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి....**
**పార్టీ సీనియర్లకా.. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించిన వారిగా...**
**! శంఖంలో నీళ్లు పోస్తే తీర్థమైనట్టుగా చివరికి వారిదే నిర్ణయం..**



**కోదాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకున్నప్పటికీ చైర్మన్ పదవికి పోటీ ఉండటంతో ఎంపిక ప్రక్రియ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి లకు తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు. నామినేషన్ వేసే క్రమంలో చైర్మన్ అభ్యర్థులను ప్రకటించకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. చైర్మన్ ఆశావహులందరకు కౌన్సిలర్ గా పోటీచేందుకు అవకాశం ఇవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అయితే చైర్మన్ బరిలో ఉన్న ఐదుగురు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడంతో ఎవరికీ చైర్మన్ పదవి దక్కుతుందో అనే అంశంపై ఉత్కంఠ నెలకొన్నది. ఈ ఉత్కంఠను అధిగమించి చైర్మన్ ఎంపిక చేసేందుకు అధినాయకుడు కౌంటింగ్ హాల్ నుంచి నేరుగా విజయం సాధించిన కౌన్సిలర్లను హైదరాబాద్ క్యాంపుకు తరలించే ఏర్పాటు చేశారు. చైర్మన్ బరిలో ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు, పారా సత్యవతి సీతయ్య, దేవరపల్లి మల్లీశ్వరి, గుండపనేని పద్మావతి నాగేశ్వరరావు లతో తోపాటు మైనారిటీ అభ్యర్థిని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుమార్తె ఎస్కే నేహా పోటీలో ఉన్నారు. ఎవరికివారు తమకే చైర్మన్ పదవి కావాలని పట్టు పడుతుండడంతో నిర్ణయం తీసుకోవడం మంత్రి ఉత్తమ్ కు సవాలుగా మారింది. నామినేషన్ కు ముందే చైర్మన్ అభ్యర్థిని ప్రకటిస్తే దుష్పరిణామాలు సంభవిస్తాయనే ఆలోచనతోనే చైర్మన్ ఆశావహులను పోటీలకు దింపినట్టు తెలుస్తుంది. క్యాంపులో శనివారం కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఎవరి అభ్యర్థిత్వం ఖరారు చేసినప్పటికీ అందరూ ఆమోదించాలని పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. దీంతోపాటు ఒక్కొక్కరిని విడివిడిగా కలసి సీల్ కవర్లో ఎవరి పేరు ఉంటే వారిని ఆమోదించాలన్న అంశాన్ని కౌన్సిలర్లు అందరూ సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. అధిష్టాన నిర్ణయాన్ని కట్టబడి ఉంటామని స్పష్టం చేసినట్టు తెలుస్తుంది. అయినప్పటికీ చైర్మన్, వైస్ చైర్మన్ ల పేర్లను ఇప్పటివరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తన అనుచరుల వద్ద సైతం లీక్ చేయకపోవడం గమనార్హం. అయితే ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకొని చైర్మన్ పదవిని ఖరారు చేస్తారో ఇప్పటివరకు అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని, పార్టీలో సీనియారిటీకా, అసెంబ్లీ ఎన్నికల్లో పద్మావతి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషిచేసిన సీనియర్ నాయకులకా, చివరి నిమిషంలో పోటీ చేయించిన పార్టీ విధేయులకా, సామాజిక సమీకరణల ను పరిగణలోకి తీసుకుంటారా అనే అంశం వెయ్యి డాలర్ల ప్రశ్నగా మిగిలిందని చెప్పవచ్చు. ఒకరు రెండు సంవత్సరాలు మరొకరు మూడు సంవత్సరాలనే చర్చ కూడా జరుగుతుంది. సోమవారం జరగనున్న చైర్మన్ ఎంపిక ప్రక్రియలో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని విప్ జారీ చేసిన విషయం కూడా తెలిసిందే. ఇక వైస్ చైర్మన్ ఎంపికలో కూడా కొంత ఉత్కంఠ ఉందని చెప్పవచ్చు.. చైర్మన్ బలమైన సామాజిక వర్గానికి కట్టబెడితే వైస్ చైర్మన్ గిరి బలహీన వర్గాల సామాజిక వర్గానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు మంత్రి సుముఖంగా ఉన్నట్టు తెలుస్తుంది. బలహీన వర్గాలకు చెందిన సామాజిక వర్గాలలో ఒకరిద్దరూ ఉన్నత చదువులు చదివిన మహిళలు ఉండటం కొంత కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ఒకవేళ సీనియర్ నాయకులకు అనివార్యమైన పరిస్థితిలో చైర్మన్ దక్కకపోతే భవిష్యత్తులో నామినేటెడ్ పోస్టులలో భర్తీ చేసి వారి అసంతృప్తిని చల్లబరిచే అవకాశం కూడా లేకపోలేదు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక అంశంపై నేడు కోదాడ మున్సిపాలిటీలో నిర్వహించనున్న సమావేశ మందిరంలో తేలాల్సిందే.

## ఉచిత రక్తదాన శిబిరం

**అనంతగిరి ఫిబ్రవరి 15 ప్రభాత వార్త:**



రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారని పాలవరం సర్పంచ్ మట్టపల్లి నరేష్ అన్నారు. ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెల్లంకొండ రవి పుత్రిక ఆర్విక ప్రథమ పుట్టినరోజును పురస్కరించుకొని తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాలవరం గ్రామంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 యూనిట్లు రక్తాన్ని దాతలు నుండి సేకరించారు. అనంతరం సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ఎన్నారై బెల్లంకొండ రవి పుత్రిక మొదటి పుట్టినరోజున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సేవకు ఆదర్శంగా నిలిచిన ఈ శిబిరం ప్రజల హృదయాలను తాకిందని అన్నారు. శిబిరంలో రక్తదాన దాతలుగా నిలిచిన వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్ఛందంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పోయి సకాలంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. మానవసేవలో భాగంగా ఎన్నారై రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య, మట్టపల్లి శ్రీను శ్రవణ్, కొండా నరేష్, బాలు, రాజు, వీరబాబు, విజయ్, ఉపేందర్, నర్సింరావు, తిరుపయ్య, నర్సింహా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి పూజ వేడుకలు

**మునగాల , ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

:మునగాల మండల వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో శివాలయాల్లో మహాశివరాత్రి పూజా కార్యక్రమాలు చేపట్టారు. మండల పరిధిలోని తాడువాయి, వెంకట్రాంపురం, రేపాల, కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం ఆకుపాముల, బరాఖతు గూడెం, ముకుందాపురం, గణపవరం తదితర గ్రామాల్లో విశిష్ట పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన మునగాల చెరువుగట్టు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు శివపార్వతుల కళ్యాణాన్ని వేదమంత్ర పండితో చరణ మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు కన్నులారా తిలకించడం జరిగింది. అనంతరం అన్న ప్రసాదవితరణ ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టి కోరిన కోరికలు శివుడు తీరుస్తాడని నమ్మకంతో భక్తులు ఉపవాస దీక్ష, జాగారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్రామపురంలో వీధి దీపాలు ఏర్పాటు

**అనంతగిరి ఫిబ్రవరి 15 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని వెంకట్రామాపురం గ్రామంలో సర్పంచ్ బుల్లికొండ జయరాజు ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బంది కాకుండా ప్రధాన రహదారుల్లో వీధిలైట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు సర్పంచ్ ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయడంలో సహకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, పంచాయతీ రాజ్ అధికారులకు, విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ కోటయ్య, వార్డు సభ్యులు, అమరనేని శ్రీనివాసరావు, అమరనేని వేదంతరావు వీణపల్లిదామోదరావు తదితరులు పాల్గొన్నారు.




## ఛలో సూర్యాపేటను జయప్రదం చేయండి



**చింతలపాలెం (ప్రభాత వార్త) ఫిబ్రవరి 15:**

ఈ నెల 28 న నిర్వహించనున్న ప్రజా అగ్రహా మహాసభ ఛలో సూర్యాపేటకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి సభను జయప్రదం చేయాలని మండల ఇంచార్జ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి అన్నారు. ఆదివారం ఇక్కడ ఎమ్మార్పియస్, ఎంఎస్పీ సమావేశం గొల్లపూడి రాకేష్ మాదిగ అధ్యక్షతన కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరగాలనిాజేష్ లాకప్ డెత్ కు కారణమైన పోలీసులపై అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ దేసింది. కోదాడలో రాజేష్ లాకప్ డెత్ ఘటనపై సుమారు 90 రోజులుగా న్యాయపోరాటం కొనసాగుతున్నా ప్రభుత్వం స్పందించకుండా అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి చాలా బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటన జరగకుండా పోలీసుల పైన, ఆయా శాఖలకు చెందిన అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ సమావేశం లో ఖమ్మం జిల్లా ఎమ్మార్పియస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మార్పియస్ ఎమ్మెస్పీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింత్రియాల బాలచంద్రుడు మాదిగ, ఎంఎస్పీ ఖమ్మం రాష్ట్ర నాయకులు పగిడికత్తుల ఇద్దయ్య మాదిగ, సీనియర్ నాయకులు చిలక యేసు మాదిగ, ఆరోను మాదిగ, చింతలపాలెం గ్రామ అధ్యక్షుడు గోపి మాదిగ, రాకేష్, ఇద్దయ్య మాదిగ, శ్రీను మాదిగ పాల్గొన్నారు.

## ఆలయాల్లో అన్నదానం



**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని వల్లపురం గ్రామ సమీపంలో బాల కోటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జక్కేపల్లి జాతర సందర్భంగా మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి, మోనిక దంపతులు అన్నదానం నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సంగమేశ్వర శర్మ మహాశివరాత్రి ప్రాధాన్యతను తెలియజేశారు. కరివిరాలలో గౌడ కులదేవుడైన శ్రీ కంఠమహేశ్వర సురాంబాదేవి ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కనుల విందుగా తిలకించారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి రాజేష్, దోసపాటి రమేష్, సైదులు, శ్రీను, సాలయ్య, అశోక్, సతీష్, లక్ష్మీనారాయణ, శేఖర్, నరేష్, నవీన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 17 నుండి బృందాల పర్యటన

**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

ఈనెల 17 నుంచి 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థుల రికార్డులను పరిశీలించేందుకు బృందాలు పర్యటిస్తాయి. అంతర్గత మార్కుల కేటాయింపు నిమిత్తం ఈ బృందాలు పాఠశాలలను తనిఖీ చేయనున్నాయి. జిల్లాలో 34 బృందాలను నియమించారు. ఒక్కొక్క బృందంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు మరో నలుగురు సబ్జెక్ట టీచర్లు ఉంటారు. బృందాలు కేటాయించిన పాఠశాలలకు వెళ్లి ఒక్కొక్క సబ్జెక్టుకు 20 మార్కులు చొప్పున అంతర్గత మార్కులు విద్యార్థుల ప్రగతి ఆధారంగా కేటాయిస్తారు. 80 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. జిల్లాలోని 23 మండలాలకు ఈ బృందాలను కేటాయించారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి

**పెద్దవూర ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా చింతపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ దున్న ఇద్దాస్ ఆరాధన మహోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయి మహిళ కబడ్డీ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఎమ్మెల్సీ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి లక్ష రూపాయల నగదు సౌత్ సెంట్రల్ రైల్వే కు, రెండవ బహుమతి 75 వేల రూపాయల నగదు,అబ్బాస్ ఎడ్యుకేషన్ సొసైటీకి, మూడవ బహుమతి ది మిషన్ 50వేల రూపాయల నగదులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ చింతపల్లిలో కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, గ్రామ పెద్దలు యువకులు సమన్వయంతో ఐకమత్యంతో కలిసి శ్రీశ్రీశ్రీ దున్న ఇద్దాసు ఆరాధన మహోత్సవాలను ఘనంగా జరుపుకోవడం పట్ల, అదేవిధంగా జాతీయస్థాయి మహిళా కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జటావత్ రవి నాయక్, మాజీ జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు సుంకిరెడ్డి పద్మా సంజీవరెడ్డి,నడ్డి లింగయ్య యాదవ్, పోతునూరు సర్పంచ్, బసిరెడ్డిపల్లి సర్పంచ్ తుడుం రాకేష్,తెప్పలమడుగు సర్పంచ్ లక్ష్మణ్ యాదవ్, పెద్దవూర ఉప సర్పంచ్ కట్టెబోయిన ఉదయ్ కుమార్ యాదవ్,టోర్నమెంట్ నిర్వాహకులు షేక్ అబ్బాస్,రవి నాయక్, ది మిషన్ వ్యవస్థాపకులు,కొట్టే ఏడుకొండలు యాదవ్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, మద్ది మహేందర్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కర్తయ్య, భూలోకరావు, చింతపల్లి గ్రామ యువకులు,పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి15**



నిడమనూరు మండలంలోని శివ భక్తులు ఆదివారం ఉదయం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వెంగన్న గూడెం, శివాలయం తో పాటు నిడమనూరు మండలంలోని శివాలయాలు మండల కేంద్రంలోని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ముందు రోజే శనివారం రాత్రి సాంప్రదాయం ప్రకారం శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారు వేకువ జామున నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా వేంపాడు శివాలయంలో భక్తులు శివపార్వతుల కళ్యాణానికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించి తమ తమ మొక్కలను తీర్చుకున్నారు. మహా అన్నదానానికి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేంపాడు, నిడమనూర్ శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందు రోజు నుంచే నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినారు. మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని ఆలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించారు.శివనామ స్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో శివాలయ ధర్మకర్త మీ రెడ్డి పుష్పలత, సర్పంచ్ సంధ్య, శ్రీనివాస్, అంకతి సత్యం, మేరెడ్డి వెంకటరమణ, చరక శ్రీను, వెంగన్న గూడెం సర్పంచ్ సలాది నాగమణి నాగరాజు, ఉప సర్పంచ్ కవిత అంజయ్య, పసుపులేటి మధు, వేంపాడు బుర్రి స్వాతి పరమేష్, మేరెడ్డి స్ఫూర్తి, రాంబాబు నాయుడు, వెంకన్న ప్రసాద్ శర్మ నారాయణ వెంకటరమణ శర్మ గోపి శర్మ శివభక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:**



మహాశివరాత్రి పురస్కరించుకొని అనుమల మండలం పేరూరు గ్రామంలోని స్వయంభు సోమేశ్వర స్వామి ఆలయంలో హాలియాలోని శివాలయంలో ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకుని అక్కడ నిర్వహించిన అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన చైర్మన్లు రీక్కల కొండారెడ్డి, చెరుపల్లి ముత్యాలు అన్ని ఏర్పాట్లు చేశారు. భారీగా తరలివచ్చిన భక్తులు క్యూ లైన్ లో వెంట వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. పేరూరు శివాలయంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆదివారం రాత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించే పేరూరు జాతర మహోత్సవానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొంటారు. కార్యక్రమంలో ధర్మకర్తలు చెన్నబోయిన శ్రీనివాస్, దుండిగల పెద్ద నరసింహ, ఎడవల్లి సునీత రాంబాబు, జానపాటి వెంకన్న ,కొండోజు సైదాచారి, ఆంగోతు పాండు నాయక్, అర్చకులు గంగాపురం రాకేష్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు నేటి నుండి శిక్షణ కార్యక్రమం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)**

:జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల్లో ఇటీవల ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నేడు సోమవారం నుండి ప్రారంభమవుతున్నట్లు ఎంపీడీఓ ఝాన్సీ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ రామన్నగూడెం రైతు వేదికలో ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 10.00 గంటలకు జరుగుతుంది.. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు తప్పనిసరిగా పాల్గొని శిక్షణను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఝాన్సీ కోరారు.

## ఉమామహేశ్వర గుడికి వీధి లైట్లు బహూకరించిన లింగంపల్లి సైదులు

**అర్వపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త)**



:అర్వపల్లి గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి గుడికి లింగంపల్లి సైదులు-స్వప్న దంపతలు బహుకరించిన రూ. 5,000 విలువగల వీధి లైట్లు ఆలయ అభివృద్ధికి ఉపయోగకరంగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ మాట్లాడుతూ, ఉమామహేశ్వర గుడి అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ ఇలాగే సహకరించాలని ఆకాంక్షి ంచారు.

## మహాశివరాత్రి సందర్భంగా గంగా దేవమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త):**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గంగా దేవమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసి, అర్చన కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మామిడి సత్యనారాయణ, మత్స్యశాఖ చైర్మన్ మామిడి విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, గీస భద్రయ్య, చింతల సురేష్, బండారి నారాయణ, కాగితాల అంజయ్య, గోనెల జానయ్య, గీస ప్రవీణ్, గోనెల నరేష్, గీస సురేష్, గీస నాగరాజు, గీస రాములు, చింతల నరేష్, చింతల సైదులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్ వార్త

## చామ్లేడులో ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవం

**గుర్రంపోడు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**





గుర్రంపోడు మండలంచామ్లేడ్ గ్రామంలో వెలసిన శ్రీ పంచాయతన ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పురోహితుడు చంద్రశేఖర శర్మ మరియు ఆలయ అర్చకులు కొప్పోజు నాగరాజు చారి గారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు, కళ్యాణ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారద కిరణ్ కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.చామ్లేడ్ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.గ్రామస్తులందరి సహకారంతో ఈ వేడుకను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## కాచారంలో శివరాత్రి విశిష్టత , త్రైత సిద్ధాంత భగవద్గీత ల పై ప్రచారం

**గుర్రంపోడు,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని "త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ" సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండలంలోని కాచారం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం, శివరాత్రి పండుగ పై ప్రచారం నిర్వహించారు.శివలింగం పైన ఉన్న "మూడు విభూతి రేఖలు జీవాత్మ ఆత్మ పరమాత్మ లకు గుర్తు" అని, ఆత్మ ను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడు అని, అందుకే "మధ్య లో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెడుతారు".. మూడు ఆత్మ ల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికం లో ముఖ్యమైన విషయం.శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి శ్రద్ధ గా జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానం ను తెలియజేయడం అని అర్థంత్రిగుణములు లేని స్థితిని "రాత్రి" అంటారు."శి".. అనే బీజాక్షరం అగ్నికి గుర్తు, అలాగే "వ" అనే బీజాక్షరం నీరు కి గుర్తు అగ్ని ఏవిధంగా నీటిని దహించి ఆవిరి చేస్తుందో అలాగే జ్ఞానాగ్ని అనేది కర్మ ను కాల్చి వేస్తుంది తద్వారా జీవుడు జన్మ లు నుండి బయట పడి మోక్షం పొందుతాడు.. త్రిగుణములు లేని దైవం ను చేరుతాడు "అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి", అని అంటారు. కావున అందరూ మోక్షం పొందాలి అనేది శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదికనల్గొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పగిడిమర్రి వెంకటేశం, రంగారెడ్డి, చంద్ర మౌళి, పరమేశ్, కమలాకర్, సైదులు, శంకర్, పండు, వెంకటమ్మ, కవిత, సరిత, మంజుల లు పాల్గొన్నారు.

# మైనింగ్ మాఫియా నుండి ఉప్పలగట్లను కాపాడుకుందాం

మర్రిగూడ /గట్టుప్పల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

చేయి చేయి కలుపుదాం.. గుట్టలను రక్షించుకుందాం గట్టుప్పల్ మండలం ఏర్పాటుకి పునాది పడిన పోరాటాల చరిత్ర ఈ నేలకెంతో గర్వకారణం. ఆ పోరాటస్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ఉప్పలగట్లు - ఇవే గట్టుప్పల్ అనే పేరుకి మూలం అని పూర్వీకులు చెబుతుంటారు. గట్టుపై వెలసిన వీరభద్రస్వామి దేవాలయం, ఎత్తయిన గుట్టపై ఎప్పటికీ ఎండరాని కోనేరుతో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి. ఆధ్యాత్మిక కేంద్రం - ప్రజల విశ్వాసం శివరాత్రి రోజున తేరటిపల్లి, నామాపురం, అంతంపేట, సోమరాజుగూడెం తండాలు, లచ్చమ్మగూడెం తదితర గ్రామాల భక్తులు గట్టుపైకి చేరుకుని ఉపవాస దీక్షలు చేస్తారు. దేవాలయ కమిటీ భోజన వసతులు కల్పిస్తూ భక్తులకు సహకరిస్తోంది. ఇటీవలి కాలంలో మునుగోడు




నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వంత నిధులతో పాటు గ్రామస్థుల సహకారంతో సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం జరగడంతో గట్టుపైకి చేరుకోవడం సులభమైంది. ఇప్పుడు భక్తులు కాలినడక, బైక్‌లు, కార్ల ద్వారా సులభంగా దర్శనం చేసుకుంటున్నారు. మైనింగ్ మాఫియా కన్ను - పర్యావరణానికి ముప్పు ఇలాంటి పవిత్ర, ప్రకృతి సంపదలతో నిండిన ఉప్పలగట్లపై మైనింగ్ మాఫియా కన్ను పడినట్లు సమాచారం. కంకర మిషన్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు పొందినట్లు తెలిసి ప్రజల్లో ఆందోళన నెలకొంది. బాంబుల మోతలు, కంకర దుమ్ము వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడమే కాకుండా జీవరాశులకు నిలయమైన గుట్టలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఉప్పలగట్టు అనే పేరుకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుంది. జీవనాధారాలపై ప్రభావం గుట్టల చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు మేకలు, గొర్రెలు మేపుకుంటూ జీవనాధారం పొందుతున్నారు. మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే వారి ఉపాధి దెబ్బతింటుంది. ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. గ్రామాల వాతావరణం కాలుష్యంతో కలుషితం అవుతుంది. ప్రభుత్వానికి విజ్ఞప్తి రాష్ట్ర కన్వీనర్‌గా కంచుకట్ల సుభాష్ (ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి, తెలంగాణ) ప్రభుత్వాన్ని వెంటనే మైనింగ్ అనుమతులు రద్దు చేసి ఉప్పలగట్లను రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, ఆధ్యాత్మిక-ప్రకృతి సంపదను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# మర్రిగూడ - నాంపల్లి ప్రధాన రహదారి విస్తరణ

మర్రిగూడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో వాహనదారులను ఇబ్బంది పెడుతున్న ఇరుకు రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మర్రిగూడ నుంచి నాంపల్లి మండలానికి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ లేకపోవడంతో రోజూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యపై స్థానిక సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ సత్వరమే స్పందించి వినూత్నంగా చర్యలు చేపట్టారు. ఈ రహదారి ప్రాంతీయ రవాణాకు కీలక మార్గం. అయితే రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ నిలిచిపోవడం సాధారణమైపోయింది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు పక్కకు



తప్పుకునే స్థలం కూడా లేక ప్రమాద పరిస్థితులు నెలకొంటున్నాయి. సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్ నిధుల కోసం వేచి చూడకుండా అందుబాటులో ఉన్న వనరులతో రహదారి విస్తరణకు పూనుకున్నారు. రోడ్డు పక్కన ఉన్న మోరిని మూసివేసి దానిపై పటిష్టమైన ప్రీకాస్ట్ కాంక్రీట్ స్లాబ్‌లు అమర్చారు. అనంతరం సైడ్ భాగాలను సిమెంట్ కాంక్రీట్‌తో బలపరిచి సమతలీకరణ చేశారు. దీంతో రహదారి వెడల్పు పెరిగి వాహనదారులకు, పాదాచారులకు గణనీయ ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజా సంక్షేమమే మా ప్రాధాన్యత. గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కరిస్తాం. నిధుల కొరతను నెపంగా చూపకుండా అందుబాటులో ఉన్న సాంకేతికతతో అభివృద్ధి పనులు చేపడతాం" అని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ యంత్రాంగాన్ని సమర్థవంతంగా వినియోగించి పనులు పూర్తి చేసిన సర్పంచ్‌కు వాహనదారులు, స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సాయినాథుడిని దర్శించుకున్న గోరక్ష గాడిల్కర్

చింతపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:



చింతపల్లిలోని సాయిసన్నిధికి షిరిడీ సాయి సంస్థాన్ (సిఈవో) గోరక్ష గాడిల్కర్ ఆదివారం సకుటుంబ సమేతంగా విచ్చేసి సాయినాథుడిని దర్శించుకున్నారు. గోపూజ, సాయినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితులచే ఆశీర్వచనం పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయనిర్వహణ ఎంతో చక్కగా జరుగుతోందని ప్రశంసించారు. వారిని శ్రీ షిరిడీసాయి సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ , ట్రస్ట్ సభ్యులు కొమిరిశెట్టి వెంకటయ్య, వూరె కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి , ముచ్చర్ల యాదగిరి, తడకమళ్ళ శ్రీనివాస్‌లు సత్కరించారు.

## దాసరి వెంకటయ్య మృతి బాధాకరం

చింతపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:

నెల్వలపల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకటయ్య అకాల మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం నెల్వలపల్లి గ్రామంలో దాసరి వెంకటయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడా సానుభూతి తెలిపారు. వారి వెంట చింతపల్లి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, చింతపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, నెల్వలపల్లి మాజీ సర్పంచ్ గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు, దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్, నెల్వలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొలగోని శారద వినోద్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కదారి మల్లయ్య, ముస్లిం మైనారిటీ నాయకులు యం.డి.ఖాలేద్, సిమర్ల శ్రీనుయాదవ్, రమావత్ మాంత్య నాయక్, రెడ్డి పరమేష్, ఉడుత శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సేవలాల్ మహారాజ్ జయంతి



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లిలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు బంజారా సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని బంజారా భవన్ వద్ద భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ర్యాలీగా మల్లెపల్లి సర్కిల్ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంజారా జాతి ఐక్యతకు ప్రతీకగా, ధర్మబాటలో నడిపించిన మహనీయుడిగా సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బంజారా సేవాసంఘం అధ్యక్షులు రమావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్ నాయక్, బంజారా సేవాసంఘం నాయకులు దాశ్రునాయక్, దీప్లా నాయక్, తులసీరామ్, పాండు, రవినాయక్, నాగరాజు నాయక్, లాలు, భీమ్ సింగ్, జగన్, శ్రీను, రమేష్‌లతోపాటు మల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్న సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువకులు, బాబోజీలు, ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మునుగోడు వార్త

## చదువుకు పేదరికం అడ్డం కాదు

మర్రిగూడ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మండలంలోని మేటి చందాపూర్ గ్రామానికి చెందిన లపంగి శ్రీను-పార్వతమ్మ దంపతుల కూతురు శివానికి కామారెడ్డి మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు లభించడం గ్రామానికి గర్వకారణమైంది. నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన శివాని ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోంది. అయితే కుటుంబ పేదరిక పరిస్థితులు ఆమె విద్యాభ్యాసానికి అడ్డంకిగా మారుతున్న వేళ, ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు. మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్ మధ్యవర్తిత్వంతో, శ్రీనివాస్ రెడ్డి రూ.50,000 ఆర్థిక సహాయం అందించారు. . ఈ కార్యక్రమంలో గిరి యాదయ్య, వార్డ్ మెంబర్ గుల్లి నర్సింహ, లపంగి భిక్షం, జోగు గణేష పాల్గొన్నారు.

## శంభు లింగేశ్వర స్వామి ఆలయం మహా జాతర

మర్రిగూడ , ఫిబ్రవరి 15: ప్రభాతవార్త



మేటి చందాపురం గ్రామంలోని శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహా జాతర భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతోంది. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా రెండో రోజు కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య జరిగింది. తలంబ్రాలు, మంగళ నీరాజనం, మంత్రపుష్పాలు, తీర్థప్రసాదాల పంపిణీ వంటి పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పుణ్యక్షేత్రంగా మారింది. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ మాట్లాడుతూ, ఈ మహా జాతర గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. స్వామివారి కటాక్షంతో గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మహా జాతర సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాల అలంకరణతో ప్రకాశిస్తూ భక్తులను ఆకట్టుకుంది.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

మర్రిగూడ: ఫిబ్రవరి 15 ప్రభాత వా

సరంపేట గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గామంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ నక్క రాములమ్మ రవి మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ర్యాలీ గ్రామ ప్రధాన వీధుల గుండా గీతాలతో, నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణ్ నాయక్, మంగు నాయక్, భాస్కర్, ప్రసాద్ డీఎస్పీ నాయకులు గిరి మహారాజ్, రాజు మహారాజ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

మర్రిగూడలో బంజారా నాయకులు శ్రీ సంతు సేవాలాల్ 287వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మందిరం నుండి మర్రిగూడ చౌరస్తా వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. డోలు, తాషాలు మోగిస్తూ, బంజారా సంప్రదాయ వేషధారణలో యువతులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జయజయధ్వానాలతో మండల కేంద్రం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, కొండూరు సర్పంచ్ సీతారాం నాయక్, బంజారా సంఘాల నాయకులు, పలు తండాల వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకులు సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక దార్శనికుడు మాత్రమే కాకుండా, సామాజిక సంస్కర్తగా నిలిచారని వక్తలు కొనియాడారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించారు.

# పరమేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 15





మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లాకే తలమానికమైనటు వంటి ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు ఆధ్వర్యంలో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్ని వసతులు కల్పించి స్వామి వారిని తనివితీరా దర్శించుకుని పూజలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. స్వామివారి మహా మండపంలో సామూహిక అభిషేకములు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం ఆదివారం తెల్లవారుజాము నుండే నిజాభిషేకములు, ప్రత్యేక అలంకారములు, వేదమంత్రాల తో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు, అర్చనలు నిర్వహించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు



ముందు ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదాలు, వేదాశీస్సులు అందజేశారు. నియోజక వర్గ ప్రజలంతా స్వామివారి కృపా కటాక్షాలతో సుభిక్షంగా ఉండాలని కోరు కున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలో పాలకవర్గాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయ నున్నామని ఆయన అన్నారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉరుమడ్లలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, స్వయంగా భోజనం వడ్డించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, మాజీ జడ్పీటీసీ సుంకరి దనమ్మ యాదగిరి, చిట్యాల పీఏసీఎస్ మాజీ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, పీఆర్టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, తాళ్లవెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుత్తా వెంకటరాంరెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డు



శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరి వెంకన్న, గంగాపురం రాము, ఎలిమినేటి హరీ ప్రసాద్ రెడ్డి, పాకాల దినేష్, మర్రి రమేష్, అనంతుల శంకర్, గుత్తా రవీందర్ రెడ్డి, సుంకరి శేఖర్, సుంకరి శ్రీను, సుంకరి అశోక్, సుంకరి యాదయ్య, మాదగోని దేవయ్య, గంగాపురం లక్ష్మణ్, ఉయ్యాల మల్లేష్, సుంకరి సత్తయ్య, గంగాపురం యాదయ్య, పంతంగి యాదయ్య, పంతంగి గణేశ్, సుంకరి మురళి, సుంకరి ఉపేందర్, బైరు వెంకన్న, సాగర్ల మారయ్య, వసుకుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకాపర్తిలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలోని శివాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివ పార్వతుల కళ్యాణమహోత్సవం ఆదివారం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలం కరించిన వేదికపై ఆసీనులను చేసి ఆలయ పురోహితులు కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం పద్మ దంపతులు శివపార్వతులకు పుస్తెమట్టెలు సమర్పించగా, పురోహితుల వేదమంత్రాల నడుమ భక్తుల హర్షద్వానాలతో నేత్రపర్వంగా సాగిన ఆదిదంపతుల కల్యాణ క్రతువు వీక్షించి భక్తులు తరించారు. అనంతరం



బీస్వామివారిని దర్శించుకుని, కట్నకానుకలు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. మర్రి గోపాల్ రెడ్డి దంపతులతో పాటు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివ నామ స్మరణతో మారుమ్రోగిన శివాలయం

**చిట్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదిన వేడుకలు సందర్భంగా స్థానిక శివాలయం భక్తుల శివనామస్మరణతో మారు మోగిపోయింది. దేవాలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వం లో ఉదయం నుండే స్వామివారికి రుద్రాభిషేకములు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడం కోసం భక్తులు క్యూ కట్టారు. సాయంత్రం కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు అన్ని చర్యలు చేపట్టారు.






## ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తి

చిట్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



నూతన మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారనికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11 గంటలకి కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం, 12 గంటల 30 నిమిషములకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక ఉంటుందని ఆయన తెలిపారు. జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

కట్టంగూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త,



కట్టంగూరు మండలంలో మహాశివరాత్రి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ముక్కంటికి జలాభిషేకం చేసి పత్రి సమర్పించారు. మండలంలోని శైవ క్షేత్రాలన్నీ శివనామ స్మరణతో మారుమోగాయి. ఈ సందర్భంగా ఆలయాలలో మహాశివునికి అభిషేకాలు.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయపూజారులు రామడుగు శ్రీనివాస్ శర్మ, కొటారు సత్యనారాయణశర్మ, పెండ్యాల శివప్రసాద్శర్మ, నర్సింగోజు బిక్షమాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు..

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 15



మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎస్సీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ డా" ప్రేమ్ సాగర్, హాస్టల్ డైరెక్టర్ డా"దోమల రమేష్ పాల్గొని సేవాలాల్ బోధించిన ధర్మం,సేవ,నిజాయితీ లాంటి వాటిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు నడవాలని సూచించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు రమేష్ నాయక్,మురళి నాయక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛాయా సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ రూరల్ ఫిబ్రవరి 15, ప్రభాత వార్త:**







మహాశివరాత్రి పర్వదినాని పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని పానగల్లు చారిత్రాత్మక దేవాలయాలైన ఛాయా సోమేశ్వరాలయం, పచ్చల సోమేశ్వరాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకుల చేతుల మీదుగా అభిషేకాలు, అర్చనలు జరిపించి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ దేవాలయాలు తెలంగాణకు గర్వకారణం అని పేర్కొన్నారు. క్రీస్తు శకం 11, 12 వ శతాబ్దములకు చెందిన ఈ ఆలయాల్లో అద్భుత శిల్పకళ ఉట్టిపడుతుందని, పానగల్లు దేవాలయాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసి దేశ విదేశాలకు భక్తులను పర్యాటకులను ఆకర్షితులయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చారిత్రక దేవాలయాలకు యునెస్కో గుర్తింపు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఇటువంటి వారసత్వ కట్టడాలను ప్రపంచ పటంలో నిలబెట్టడం మనందరి బాధ్యతని అన్నారు. ఛాయా సోమేశ్వరాలయం గర్భగుడిలో ఎల్లప్పుడూ ఒకే విధంగా నీడ (ఛాయా) నిలకడగా ఉండడం ప్రత్యేకతగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తావించారు. ఇది ఆలయ నిర్మాణంలో విశిష్టాన్ని తెలియజేస్తోందని చెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు తమకు విజయం అందించడం ఒక గిఫ్ట్ ల భావిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మేయర్ ఎన్నిక అనంతరం అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలోని క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాల్సిన అవసరం ఉంది

### జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్





**నల్గొండ. ప్రభాతవార్త ఫిబ్రవరి. 15** ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభను గుర్తించి మండల , జిల్లా , రాష్ట్ర స్థాయి నుంచి ఇంటర్నేషనల్ స్థాయి వరకు తీసు కెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వేదికలేమి కారణంగా క్రీడాకారులు ముందుకు రాలేక పోతున్నారని, సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఆ ప్రతిభకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జిల్లా పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చు. ప్రభుత్వం క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ, ప్రోత్సాహకాలు అందించేందుకు కట్టుబడి ఉంది. ఈ క్రీడా పోటీల ద్వారా యువతలో జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందుతాయని కలెక్టర్ వివరించారు. విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి మరింత ఉన్నత స్థాయికి చేరాలని. నల్గొండ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మెడల్ తీసుకురావాలని ఆకాంక్షించారు. వివిధ కోచ్ లు సెక్రటరీలతో మాట్లాడిన కలెక్టర్ విద్యార్థులకు మెరుగైన క్రీడశిక్షణ కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. సీఎం క్రీడా కప్ పోటీలలో భాగంగా హాకీ ,బేస్ బాల్, తైక్వాండో, సైకిలింగ్ ,క్యారం, షూటింగ్ ,సీలింగ్, రోయింగ్, సెన్సింగ్ వంటి పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, క్రీడల కోచ్ లు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల ద్వారా నాణ్యమైనవి

### పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.జీ.వి రమేష్

**నల్గొండ ఫిబ్రవరి 15, ప్రభాత వార్త:** మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల నల్గొండ పాఠశాల వార్షికోత్సవం జరిగింది. దీనికి అతిథులుగా హాజరైన పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి వి రమేష్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ విద్యా సంస్థల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధిస్తున్నట్టు తెలియజేశారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని వారి లక్ష్యాన్ని సాధించుకోవాల్సిందిగా కోరారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధన కోసం నిరంతరం కృషిచేసి మంచి ఫలితాలను సాధించి, ఈ సమాజానికి ఉపయోగ పడవలసినందిగా విజ్ఞప్తి చేశారు. కళాశాలలో ఇంత అద్భుతంగా వేడుకలు ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ సంధ్య మరియు అధ్యాపకులను అభినందించారు. ఈ కాలంలో పేద విద్యార్థులకు గురుకు లాలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని వాటిని ఉపయోగించుకుని విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించి ప్రగతి సాధించాలని, గొప్ప వ్యక్తుల ఉదాహరణలు చెబుతూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులను తమ ప్రసంగం ద్వారా తెలియజేశారు. బీసీ గురుకులాల క్రీడలలో మంచి ప్రగతి సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినులను ప్రశంసించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. సంధ్య పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను నివేదించారు. ఈ సంవత్సర కాలంలో జరిగిన వివిధ కార్యక్రమాలను తమ ఉపన్యాసంలో తెలియ జేశారు. పాఠశాలలో విద్యార్థినులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీ చూప రులను అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ కూడా సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఏజీఓ వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ సంధ్య, ఎంఈఓ అరుంధతి, పీఓ శివాజీ రాజ్, డా. ఇక్తియర్, మరియు కత్తుల శంకర్ పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

## దేవరకొండ నియోజకవర్గంలో శివనామస్మరణం



**దేవరకొండ ఫిబ్రవరి 15ప్రభాత వార్త :**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఖిఓం నమః శివాయఖి అనే పంచాక్షరి మంత్రంతో ఆలయ పరిసరాలన్నీ మారుమోగాయి ఆదివారం తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాలకు పోటెత్తి తమ ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద భారీ క్యూలైన్లు నియోజకవర్గ కేంద్రంలోని పురాతన శివాలయాలతో పాటు చుట్టుపక్కల ప్రసిద్ధ క్షేత్రాల వద్ద భక్తులు తెల్లవారుజామున 4 గంటల నుండే బారులు తీరారు. ఉపవాస దీక్షలతో ఉన్న మహిళలు, పురుషులు శివలింగానికి అభిషేకాలు, అర్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. పాలు, పెరుగు, తేనె, పంచామృతాలతో స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. శివాలయాలన్నీ విద్యుత్ దీపాలు, పూల మాలలతో శోభాయమానంగా ముస్తాబయ్యాయి. పలు ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహార వితరణ చేశారు. నియోజకవర్గంలోని కొండల్లో వెలిసిన స్వయంభూ లింగాలను దర్శించుకునేందుకు భక్తులు ప్రకృతి మార్గాల్లో సైతం ప్రయాణించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం వేళల్లో శివాలయాల్లో నిర్వహించిన ఖిమహా రుద్రాభిషేకంఖి, ఖిజాగరణఖి కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివస్మరణలో మునిగిపోయారు.

## శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నల్లగొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నల్లగొండ పానగల్ లోని పచ్చల మరియు ఛాయాసోమేశ్వర దేవాలయాలను నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వామివారి తీర్థ ప్రసాదలను అందజేసి శేషవస్త్రాన్ని అందజేసి ఆశీర్వదించారు. అనంతరం తిప్పర్తి మండలం మామిడాల శంబు లింగేశ్వరస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి కొరకు 300116/మూడు లక్ష ల నూటపదహారు రూపాయల విరాళం ప్రకటించారు. ఆయన వెం ట నల్లగొండ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, రెండో డివిజన్ కార్పొరేటర్ పెటిక యాదయ్య, మామిడాల సర్పంచ్ కొత్తపల్లి సైదులు మాజీ కౌన్సిలర్ లు రావుల శ్రీనివాస రెడ్డి, కందుల లక్ష్మయ్య సూర మహేష్, ప్రదీప్ యాదవ్, రాపోలు వెంకటేశ్వర్లు, తిప్పర్తి మహిళా అధ్యక్షురాలు కోండ్ర స్వరూప, ఊటుకూరు యాదగిరి రెడ్డి, మొకిరాల కృష్ణ నక్క సైదులు నవీన్ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## శివనామస్మరణముతో మారుమోగిన శివాలయాలు

**వలిగొండ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తుల శివనామస్మరణంతో మార్మోగాయి. మండలంలోని సంఘం గ్రామంలో గల భీమలింగేశ్వర స్వామి వద్ద భక్తుల తాకిడి అధికంగా ఉంది. శివ పార్వతి విగ్రహాలను స్థానిక సర్పంచ్ లలిత లింగస్వామిలు ఆలయం వద్దకు తీసుకువచ్చారు. స్వామివారి కల్యాణానికి పరిసర ప్రాంత ప్రజలు శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణి అన్ని తిలకించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ భీమలింగం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వలిగొండ పట్టణ కేంద్రంలోని కొండపై గల శిఖర లింగ స్వామికి ఉదయం నుండి భక్తులు కొండపైకి



బారులు తీరి స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు అర్చనలు చేశారు. మండలంలోని మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో గల పంచముఖ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని రెగ్యులర్ ఏపాక గ్రామంలో భవాని శంకర్ స్వామి దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహించే విధంగానే స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

## భువనగిరిలో ఓటు వివాదం రగులింది

**ఓటు వేయలేదంటూ ఇండ్లపై దాడులు**

**అరాచకాలకు వ్యతిరేకంగా కాలనీవాసుల ర్యాలీ,**

**భువనగిరి రూరల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**

భువనగిరి పట్టణ కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన అర్బన్ కాలనీలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలవడంతో, "ఓటు వేసి గెలిపించలేదంటూ" పద్మశాలి కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ఇండ్లపై దాడులకు పాల్పడినట్లు కాలనీవాసులు ఆరోపించారు. ఫలితాలు వెలువడిన రాత్రి నుంచే బాధిత కుటుంబాలపై దుర్భాషలాడుతూ, ఇండ్లపై రాళ్లు, బీరు సీసాలు విసురుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాలనీ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

### రాస్తారోకోతో నిరసన..

. పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు పంచిన చీరలు, హాట్ బాక్సులు, నగదు, మద్యం సీసాలను రోడ్డుపై పడేసి నిరసన తెలిపారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### పోలీసుల హామీతో విరమణ..

పోలీసులు బాధితులతో మాట్లాడి రక్షణ కల్పిస్తామని, దాడులకు పాల్పడిన వారిపై అధికారికంగా ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు రాస్తారోకోను విరమించారు. అనంతరం బాధిత కుటుంబాలు ర్యాలీగా వెళ్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమకు ప్రాణభయం ఉందని, పోలీసులే రక్షణ కల్పించాలని కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవంప్రత్యేక పూజలు**

**నిర్వహించిన హైకోర్టు న్యాయమూర్తి వాకిటి**

**రామకృష్ణారెడ్డిశివాలయాలకు పోటెత్తిన భక్తులు**

**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

యాదాద్రి జిల్లా బీబీనగర్ మండల వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో ఆదివారం శివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామ స్మరణతో మార్మోగాయి. తెల్లవారుజామున పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు చేరుకుని శివునికి అభిషేకాలు, అర్చనలు, ఏక రుద్ర, సామూహిక రుద్రాభిషేకాలు చేశారు. మండల కేంద్రంలోని శివాలయం ఉదయం నుండి రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ దంపతులు పండ్లు పంపిణీ చేశారు. మహాదేవపురం అక్కన్న మాదన్న ఆలయాలను హైకోర్టు న్యాయమూర్తి వాకిటి రామకృష్ణారెడ్డి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా న్యాయమూర్తి స్వాతి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఖర్జూర పండ్లు పంపిణీ చేశారు. కొండమడుగు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉమామహేశ్వర కళ్యాణ నిర్వహించారు. చిన్న రావుల పల్లి లో శ్రీ రామలింగేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు భారంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జైనపల్లి శివాలయం లో లింగోద్భవ రుద్రాభిషేకాలు నిర్వహించారు. మక్త అనంతారం గ్రామంలోని శ్రీ మహాదేవ ఆంజనేయస్వామి దేవాలయంలో మహాదేవ కల్యాణం మహోత్సవాన్ని నిర్వహించారు. వెంకిర్యాల గ్రామంలో అభీష్ట సిద్ధి లింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గూడూరు గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి



నవగ్రహ దేవాలయంలో తృతీయ వార్షికోత్సవం, మహాశివరాత్రి సందర్భంగా లింగోద్భవ కాలంలో అభిషేకాలు, శివకళ్యాణం నిర్వహించారు. రాయరావుపేటలో గల భవాని రామలింగేశ్వర ఆలయంలో సర్పంచ్ బుర్ర రమేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవపురం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యాం గౌడ్ దంపతులు ఆలయానికి మకర తోరణం అందించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్న ఆలయాల్లో ఆదివారం సాయంత్రం ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, ఈవో రుద్ర వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్‌లో చేరిన ఇండిపెండెంట్ కౌన్సిలర్

**మోత్కూర్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త;**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలపురం 5వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, డాక్టర్ లక్ష్మీ నరసింహారెడ్డిల సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఇండిపెండెంట్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ కౌన్సిలర్ల సంఖ్య తొమ్మిదికి చేరింది. అనురాధ శ్రీనివాస్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మోత్కూరు మున్సిపాలిటీ సీనియర్ నాయకులు చుక్క వెంకన్న కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతల రాజిరెడ్డి, చింతల సందీప్ రెడ్డి, మహమ్మద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.






## బొమ్మగాని ధర్మబిక్షం కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

**రామన్నపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, సి.పి.ఐ పార్టీ మాజీ ఎం.పీ బొమ్మ గాని ధర్మం కాంస్య విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంకు బండ్ పై ఏర్పాటు చేయాలని గీతా పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద గీత పని వారల సంఘం ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ మాజీ ఎంపీ గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ,స్వాతంత్ర పోరాట యోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, బొమ్మగాని ధర్మబిక్షం 104వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఎర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత పని వారల కోసం, వారి హక్కుల కోసం తన జీవిత కాలాన్ని త్యాగం చేసి వారి హక్కులపై పోరాడి ఎన్నో చిరస్మరణీయ విజయాలను సాధించిన బొమ్మ గాని ధర్మబిక్షం కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ,అదేవిధంగా వారి జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి నేటి తరం యువతకు తెలియజేయాలన్నారు. అలాగే సూర్యాపేట జిల్లాకు ధర్మబిక్షం పేరు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జయంతి వేడుకలలో గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, బాలగోని మల్లయ్య, గంగాపురం యాదయ్య, బాలగోని నరసింహ, కూనూరు కృష్ణ, వీరమల్ల ముత్తయ్య, బత్తుల సత్తయ్య, గుండు లింగయ్య, గోపగోని మల్లయ్య, భూపతి నరసింహ, వీరమల్ల వెంకటయ్య, పల్లె మల్లేష్, ఆకిటి స్వామి, వీరమల్ల నరసింహ, వీరమల్ల శేఖర్, గోపగోని గోపాల్, గిరకల శంకరయ్య , లింగస్వామి శంకరయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి రెసిడెన్షియల్ విద్యార్థి మృతి

**చికిత్స పొందుతున్న మరో విద్యార్థి**

***భువనగిరి రూరల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త***



:..భువనగిరి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బాల ఆకాష్,రహమత్ అలీ ఖాన్ అనే ఇద్దరు విద్యార్థులు పాఠశాల సమీపంలో ఉన్నటువంటి నీటి కుంటలో పడి ఈత రాకపోవడంతో కేకలు వేస్తూ మునిగిపోతుండగా స్థానికులు పాఠశాల ఉపాధ్యాయులకు సమాచారం అందించి కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే బాల ఆకాష్ మృతి చెందినట్లు గుర్తించారు. రహమత్ అలీఖాన్ తీవ్ర అస్వస్థతకు గురికాగా చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కేతేపల్లి మండలం అనుపాముల గ్రామానికి చెందిన మృతుడి తండ్రి అంటోనీ రాజ్ బంధువులు, గ్రామస్తులతో హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతోనే చేతికి అందిన కొడుకు మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని న్యాయం చేస్తామని వారికి సర్ది చెప్పి రాస్తారోకో విరమింప చేశారు. ప్రస్తుతానికి రహమత్ అలీ ఖాన్ అనే విద్యార్థి ఆరోగ్యం నిల కడగా ఉందని ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపినట్లు సమాచారం.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాలునాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర నాయకులు భీమ్లా నాయక్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం బంజార ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంజారా ఉద్యోగులతో కలిసి భోగ్ బండార కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలాజీనాయక్, ఎం ఈ ఓ లు రవినాయక్, వెంకన్న నాయక్, మండల విద్యాధికారి ధర్మానాయక్, టీజీ యుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సైదులు నాయక్, జిల్లా అధ్యక్షులు కృష్ణకాంత్ నాయక్, యాద్గారి పల్లి హైస్కూల్

## హర హర మహాదేవ... శంభో శంకర

**శివ నామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు....మహా శివరాత్రి సందర్భంగా పోటెత్తిన భక్త జన సంద్రం.**

**.. మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శైవ క్షేత్రాలన్నీ శివ నామ స్మరణ తో మార్మోగాయి. వేలాదిగా తరలి వచ్చిన భక్తులు హర హర మహదేవ శంభో శంకర అంటూ చేసిన నినాదాలతో భక్తి భావం వెల్లివిరిసింది. శివరాత్రి పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంతో పాటు బోటింగ్ పార్క్ శివాలయాలకు తెల్ల వారు జామునుంచే భక్తులు పోటెత్తారు. త్రివేణి సంఘమ క్షేత్రం వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తులు పుణ్య స్నానం ఆచరించి స్వామి వార్లని దర్శించు కున్నారు. బోటింగ్ పార్క్ శివాలయంలో స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించగా వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో ఆలయ దారులన్నీ రద్దీగా మారాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీలు బారి కేడ్లు ఏర్పాటు చేయడంతో ఎండ నుంచి



రక్షణ కల్పించేలా షామియానాలు పరిచారు. భారీ క్యూ లైన్లలో నిలిచి ఉన్న భక్తులని వరుస క్రమంలో దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఉపవాసదీక్షలు చేపట్టగా వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీప అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టు కున్నాయి. ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ సహా పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన పిల్లలమర్రి శివాలయాలు

**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



సూర్యాపేట జిల్లాలో ప్రసిద్ధి చెందిన చారిత్రక దేవాలయాలైన పిల్లలమర్రి శివాలయాలకు ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పరమశివుని దర్శనానికిభక్తులు భారీగా తరలివచ్చారు.ఎరకేశ్వర స్వామి, మహాదేవ నామేశ్వర స్వామి, త్రికుటేశ్వర స్వామివారి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ కొండ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మహా శివరాత్రి పర్వదినాన శివపార్వతుల కళ్యాణంను వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు.భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లతో పాటు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో దేవాలయ డైరెక్టర్లు చిలుక ఆనంద్, చెరుకుపల్లి కృష్ణ, చెరుకుపల్లి బుచ్చిరాములు, చిత్తలూరి పూజిత, ఓబల్లోజు తేజస్విని, వల్లాల జానీ, రాయల సైదులు, సురేష్, జానీమియా, దేవాలయ ప్రధాన అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలి ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని లోటస్ స్కూల్స్ 10 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లోటస్ స్కూల్స్ చైర్మన్ బొడ్డుపల్లి వరప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ బి సుష్మ లు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వార్షికోత్స వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పాఠశాల విద్యార్థుల పట్ల మా సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ, అన్ని రకాల పోటీ పరీక్షలలో విజయానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా పాటుపడాలన్నారు. విద్యార్థుల్లో మానసిక పరివర్తన కలిగేలా క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు సహా పాఠ్య కార్యక్రమాలలో భాగంగా వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు దంపతులకు సన్మానం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని చైతన్యనగర్ బోటింగ్ వద్ద గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో పోటెత్తింది.మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వారి సతీమణి నల్లమోతు జయ, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నేత నల్లమోతు సిద్ధార్థలుస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు కుటుంబ సభ్యులకు స్థానిక కౌన్సిలర్లు గడ్డం దీపికవిజయ్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్ లు శాలువాలతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వీరికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజేశారు.



## మిర్యాలగూడ వార్త



## మున్సిపల్ పదవికి కులాలను లాగవద్దు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15. ప్రభాతవార్త**



మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవి విషయంలో కుల ప్రాతిపదికను ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దని మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ తమ కుటుంబం గత ఆరు దశాబ్దాలుగా ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ ప్రజా మద్దతుతో వివిధ పదవులు అధిరోహించామని తనకు కుల ప్రాతిపదికన ఎలాంటి పదవులు రాలేదని కొంతమంది వ్యక్తులు కేవలం ఆర్యవైశ్యుల్ని లక్ష్యంగా చేస్తూ వివాదాస్పద వ్యాఖ్యలతో కులాల మధ్య పంచాయతీ లు పెడుతున్నారని, రాజకీయాలలో అన్ని కులాల ప్రమేయం ప్రాతినిధ్యం ఉంటుందని దానిని పార్టీ అధిష్టానం గుర్తించి ప్రతిభ గల వారికే చైర్మన్ పదవికి ఎంపిక చేస్తారని తమ హయాంలో ప్రజా మద్దతుతోనే పదవులు చేపట్టామని ఎటువంటి కులాల ప్రస్తావనలేదన్నారు.

## టీటీడీ జెఈవో శరత్ నాయక్ కు ఘన సన్మానం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



తిరుమల తిరుపతి దేవస్థానం జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆడావత్ శరత్ నాయక్ ఆదివారం దామరచర్ల మండల కేంద్రానికి రాగా బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి పేరుతో గల శాలువా,పూలదండ, టవల్స్ తో ఘనంగా సన్మానించారు. తెలంగాణకు చెందిన ఒక మాజీ ఐఏఎస్ అధికారికి తిరుమల తిరుపతి దేవస్థానం జూనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి(జెఈఓ)గా నియామకం చేయడం ఆయన సమర్థతకు, పనితనానికి నిదర్శనమన్నారు. ఒక గిరిజన అధికారికి ఉన్నతమైన టీటీడీ జెఈఓ గా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించడం హర్షణీయమన్నారు. జేఈవోగా నియామకమైన శరత్ భవిష్యత్తులో టీటీడీలో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు జైత్రం నాయక్,డాక్టర్ జితేందర్,సైదా నాయక్, బంజారా సంఘం నాయకులు సీతారాం నాయక్, మాత్రు నాయక్,రఘు నాయక్,బన్సీ లాల్ నాయక్,గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు శిక్షణా కార్యక్రమం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 15ప్రభాత వార్త**



ఇటీవల సర్పంచ్ ఎన్నికలలో భాగంగా, మండలంలోని గెలుపొందిన వార్డు సభ్యుల కు,రెండు విడతలుగా మండల కేంద్రం లోని ఎంఆర్సీ భవనం లో ,జనరల్ ఓరియంటేషన్ పై శిక్షణ ఇవ్వనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశీదర్ ప్రకటనలో తెలిపా రు.మొదటి విడత లో 13 గ్రామాలకు, రెండవ విడతలో 14 గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నందున, ప్రతి ఒక్కరు శిక్షణలో పాల్గొనాలనిసూచించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు ....

సోమప్ప భక్తులకుతప్పని ట్రాఫిక్ ఇబ్బందులు











**నేరేడుచర్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేరేడు చర్ల పట్టణము మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయిమహిమాన్విత సోమప్ప సోమేశ్వర స్వామి దివ్యతేజస్సును వీక్షించి పులకించారు.మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం మండలంలోని అతి పురాతన చరిత్ర కలిగిన సోమప్ప సోమేశ్వర శైవ క్షేత్రం శివనామ స్మరణతో మార్మోగింది. బృగు మాలికేశ్వరుడు నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి తెల్లవారు జామునే స్వామివారికి ప్రత్యేక అభిషే కాలు జరిపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. స్వామి వారి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. హుజూర్ నగర్ సిఐ చరమందరాజు, ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. బూర్గులతండా నుండి సోమప్ప ఆలయానికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కార్లు ద్విచక్ర వాహనాలు ఇష్టారాజ్యం గా పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగించాయి. ఎస్సై రవీందర్ పోలీస్ సిబ్బందితో చాకచక్యంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. క్యూలైన్ల వద్ద కూడా పోలీసులను మోహరించడంతో దర్శనం సాఫీగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా సుమారు 1000 మందికి పైగా భోజనాలు ఆరగించారు. నేరేడుచర్ల అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయంలో తెల్లవారుజామున మూడు గంటల నుండే భక్తుల రద్దీ కనిపించింది ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ప్రత్యేక లింగోద్భవ కాలం లో అభిషేకాలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామ కోటేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేసి పూజలు నిర్వహించారు. శివాలయంలో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసి దాహార్తిని తీర్చారు. మరో ప్రక్క స్వామివారి దివ్య కల్యాణాన్ని జరిపించడానికి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.సోమప్ప దేవాలయంలో ఉత్సవ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, నేరేడుచర్ల శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు భక్తులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఆలయాల్లో మారోగిన శివనామస్మరణం

పెద్ద అడిశర్లపల్లి ఫిబ్రవరి 15ప్రభాత వార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పిఏపల్లి, గుడిపల్లి మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఖిఓం నమః శివాయఖి అనే పంచాక్షరి మంత్రంతో ఆలయ పరిసరాలన్నీ మారు మోగాయి ఆదివారం తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాలకు పోటెత్తి తమ ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామలలోని పురాతన శివాలయాలతో పాటు చుట్టుపక్కల ప్రసిద్ధ క్షేత్రాల వద్ద భక్తులు తెల్లవారుజామున 4 గంటల నుండే బారులు తీరారు. ఉపవాస దీక్షలతో ఉన్న మహిళలు, పురుషులు శివలింగానికి అభిషేకాలు, అర్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయంలో వద్ద రద్దీ ఎక్కువగా ఉండటంతో గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు ఆలయల వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.పాలు, పెరుగు, తేనె, పంచామృతాలతో స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. శివాలయాలన్నీ విద్యుత్ దీపాలు, పూల మాలలతో శోభాయమానంగా ముస్తాబయ్యాయి. మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహార వితరణ చేశారు, పెద్దగట్టు లో, మండల వెలిసిన స్వయంభూ లింగాలను దర్శించుకునేందుకు భక్తులు ప్రకృతి మార్గాల్లో సైతం ప్రయాణించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం వేళల్లో శివాలయాల్లో నిర్వహించిన ఖిమహా రుద్రాభిషేకంఖి, ఖిజాగరణఖి కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివస్మరణలో మునిగిపోయారు. మండల కేంద్రంలో కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శివరాత్రి మహోత్సవ ఉత్సవాలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 15

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని మంచినీళ్ల భావి వద్ద గల శ్రీ శ్రీ సిద్ధి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నార్కెట్పల్లి వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ల ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాద వితరణ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించిన అనంతరం అలంకరణ తో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు పుట్టపాక మురళి పంతులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్లు సంతోష్ కుమార్ అంజలిదుర్గ కార్యదర్శిలు పసునూరి సంపత్ సుమ కోశాధికారులు గర్రె వెంకన్న చార్టెడ్ ప్రెసిడెంట్ దేవరశెట్టి నారాయణ రుక్మిణి పాల్వాయి ప్రసాద్ బండారు శ్రీనివాసులు గీత కందగట్ల శ్రీనివాస్ పబ్బతి శేఖర్ ప్రసాద్ మంచి కంటి శ్రీనివాస్ రత్నావతి పసునూరి రాణి గరే కళావతి రంగా పద్మ తదితరులు పాల్గొన్నారు.









## చైర్మన్‌గా చిన వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి

నేరేడుచర్లఫిబ్రవరి 15 ప్రభాతవార్త





నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ గా కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గా నూకల సందీప్ కుమార్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ నెల 16 న జరుగనున్న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం కాంగ్రెస్ నుంచి గెలుపొందిన కౌన్సిలర్లు హైద్రాబాద్ క్యాంపు నుంచి నేరుగా మున్సిపాలిటీకి రానున్నారు.

## నేడు కొలువు తీరనున్న నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గం

నేరేడుచర్ల ఫిబ్రవరి15 ప్రభాత వార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో ఎన్నికైన నూతన మున్సిపల్ పాలకవర్గం ఈనెల 16న కొలువు తీరనుంది. నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నట్లుమున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆదివారం తెలిపారు. ఉదయం 11 గంటలకు మొదట నేరేడుచర్ల మున్సిపాలిటీ నుండి 15 వార్డుల నుండి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మధ్యాహ్నాం 12:30 కి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్లు 2వ వార్డు యారవ లక్ష్మి శ్రీనివాస్, 4వ వార్డు కొణతం మంజుల 5వ వార్డు నన్నేపంగు శ్రీనివాస్, 6వ వార్డు నూకల సందీప్ రెడ్డి, 8వ వార్డు తాళ్ల లావణ్య సురేష్ రెడ్డి, 9వ వార్డు ఇంజమూరి శ్రీకాంత్, 12వ వార్డు అబ్దుల్ కలీం మహమ్మద్, 13వ వార్డు బొలిశెట్టి లక్ష్మయ్య, 15వ వార్డు కొణతం వెంకటరెడ్డి బీఆర్ఎస్ పార్టీ గెలుపొందిన కౌన్సిలర్లు 1వ వార్డు గుగులోతు రవీందర్ నాయక్, 3వ వార్డు దొండపాటి అప్పిరెడ్డి,7వ వార్డు వాసా జ్యోతి ,10వ వార్డు ఇంజమూరి వెంకటమ్మ (10)11వ వార్డు మహమ్మద్ షహీన్ , జనసేన పార్టీ నుండి గెలుపొందిన 14వ వార్డు ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఉత్సాహభరితంగా ఎద్దుల పందేములు ప్రారంభం

మేళ్ళచెర్వు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణములో ఆదివారం ఉమ్మడి రాష్ట్రస్థాయి ఎదుల పెందె ములను, ఎద్దుల బలప్రదర్శనను, డి.యస్.పి. శ్రీనివాసరెడ్డి, రాష్ట్రస్థాయి పారిశ్రామికవేత్త పోశం నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు, ధర్మకర్తలు, గ్రామపెద్దలు, వేలాధిమంది రైతులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు దత్తాయిపల్లి, వేల్పుపల్లి, పల్లె పహాడ్, మాదాపురం, వేల్పు పల్లి గ్రామంలోని అతి పురాతన శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు వేద మంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు .భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. వేల్పుపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రమాకాంత్ శర్మ, రాఘవేందర్ శర్మ, మాజీ ఎంపీపీ పిన్నపురెడ్డి భూపాల్ రెడ్డి గుడిపాటి విజయసింహారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ గుండా సిద్ధులు,



బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, గుడిపాటి కరుణాకర్ రెడ్డి, శ్రీశైలం, కందోజు బ్రహ్మాచారి, పిన్నపురెడ్డి సుధీర్ రెడ్డి, బరిగే ఆంజనేయులు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, బొర్రెడ్డి మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

**రాజపేట మండలంలో .**

రాజాపేట క్తే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజపేట మండలంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. వేకువ జాము నుండి అర్ధరాత్రి లింగోద్భావం వరకు భక్తులు బారులుదీరి శివయ్యకు అభిషేక అష్టోత్తర పూజలు నిర్వహించారు. రాజపేట శ్రీ



రామకృష్ణ సాయి మందిరంలో భక్తులు సాంప్రదాయ దుస్తులతో స్వయంగా పరమశివుడికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. రుద్రాభిషేకం జరిపారు. అనంతరం శ్రీ స్వామివారికి పూలమాలలతో విశేష అలంకరణ చేసి భజన సంకీర్తనలు పాడి స్వామివారిని కొలిచారు. పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీమన్నారాయణ భక్త బృందం పూజల్లో పాల్గొని సేవలు చేశారు. సింగారం శ్రీ రాజరాజేశ్వరి స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం జరిగింది. చల్లూరు శివాలయంలో లక్ష పుష్పార్చన నిర్వహించారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు.

**రాజాపేట ఫిబ్రవరి 15 ప్రభాతవార**

రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలో సంతు సేవాలాల్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలయం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంతు సేవాలాల్ పెద్ద ఎత్తున అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు ప్రతి ఒక్కరు మంచి అలవాట్లు పెంపొందించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారని అన్నారు సమాజంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగేందుకు సమాజ పురోగతికి సంతు సేవాలాల్ చేసిన సేవలు ఎంతో గొప్ప అని అన్నారు ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని కోరారు సంతు సేవాలాల్ జయంతి వేడుకలను పుట్టగూడెంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా పుట్టగూడెం గ్రామంలో సంత సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయనకు సేవలాల్ జయంతి వేడుకల నిర్వాహకులు ఎమ్మెల్యేలు ఘనంగా సాల్వల పూలమాలతో సర్పంచి రాంజీ నాయక్ సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు



ఊట్కూరు అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, దాచేపల్లి రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బేగంపేట సర్పంచి మంత్రాల సుమన్, మీడియా ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్, పుట్టగూడెం గిరిజన నాయకులు అన్ని పార్టీల పెద్దలు సర్పంచ్ రాంజీ నాయక్, రాములు నాయక్ నాయక్, లక్ష్మణ్ నాయక్, సంతోష్ నాయక్ , గన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు........ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్: మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి...... బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజాపేట మండలంలోని పుట్టగూడంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. సందర్భంగా సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ప్రజల మేలు కోసం ఆ అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, ఆలేరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, నాయకులు రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, దేవులా నాయక్, రాణి, గన్యా, శ్రీనునాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ దంపతులు ప్రత్యేక పూజలు

**ఆలేరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు రుద్రాభిషేకం, బిల్వార్చన నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని భగవంతుడైన శివేను ప్రార్థించినట్టు తెలిపారు అనంతరం ఆలయ నిర్వహకులు ప్రభుత్వ విప్ దంపతులను ఘనంగా సన్మానించి ప్రసాదాలను అందజేశారు జైన మందిరం వద్ద టాంగాను నడిపిన ప్రభుత్వ విప్ దంపతులు..... ఆలేరు మండలంలోని జైన



మందిరం సమీపంలో టాంగా నడుపుతూ ప్రభుత్వ విప్ దంపతులు సందడి చేశారు స్థానికులతో కలిసి స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఆప్యాయంగా గడిపారు. టాంగా బండిని స్వయంగా నడిపిన ఆయనను చూసి ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు .నాయకుడు తమ మధ్య సాధారణ వ్యక్తిగా కలిసిమెలిసి ఉండడం పట్ల స్థానికులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం



కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమం లో కొలనుపాక గ్రామ ఉపసర్పంచ్ గొట్టం విజేందర్ రెడ్డి, మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, మాజి ఎంపీపీ అశోక్, కానుగు బాలరాజ్ గౌడ్, కర్రే అజయ్, తదితరులు పాల్గొన్నార




## త్వరగా హై లెవెల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి.

**రాజాపేట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



. రా జాపేట మండలంలోని పొట్టిమర్రి కాల్వపల్లి గ్రామాల మధ్యన ఉన్న వాగు మీద నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులు తొందరగా పూర్తి చేసి వినియోగం లోకి తేవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచించారు. ఆదివారం పనులను పరిశీలించి తొందరగా నిర్మాణం చేపట్టి బ్రిడ్జి అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమీప గ్రామాల సర్పంచులు పర్యవేక్షించి పనుల పురోగతిని తెలుసుకోవాలన్నారు. కాల్వపల్లి గ్రామ సర్పంచ్ ఇంజ లక్ష్మీ నరేష్, తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పేంటయ్య, యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు బల్ల మహేష్, చక్రల బాబు, గోలీ కిరణ్, ఇంజ కర్ణకర్, సంజయ్ పాల్గొన్నారు.....

చల్లూరు శివాలయంలో బీర్ల దంపతుల ప్రత్యేక పూజలు :

చెల్లూరు శ్రీశ్రీశ్రీ శివశంకర ఆలయంలో ఆదివారం ఆలయ వార్షికోత్సవం శివరాత్రి సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అనిత పుణ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచి భీమగాని బాల నరసయ్య రూప దంపతులు ఉపసర్పంచి బొంత సుధాకర్ దంపతులు ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి సత్కరించారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

**తుర్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మర్రికుంట తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, గొల్లగూడెం సర్పంచ్ ధరావత్ రమేష్ నాయక్ లు మాట్లాడుతూ ఈరోజు బంజారా సమాజానికి ఆధ్యాత్మిక గురువు, గొప్ప సంఘసంస్కర్త శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మికవేత్త మాత్రమే కాదని ఆయన ఆ కాలంలోనే సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అజ్ఞానాన్ని తొలగించడానికి కృషి చేశారని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి శ్రీశైలం ఉప సర్పంచ్ బబ్బూరి సాయి, వార్డు సభ్యులు గూడ రాజిరెడ్డి ,ధరావత్ రాజేందర్ ,ధరావత్ మైన, పాంగళ హేమలత, బబ్బూరి మహేష్, కుక్కట్ల వెంకటేశం, ధరావత్ సంతోష్, ధరావత్ శివ, సాయి కుమార్, అమరేందర్ ,జూపల్లి కనకరాజు, భాస్కర్ పాల్గొన్నారు

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**తుర్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలోని అతి పురాతనమైన మహిమగల శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా శివలింగానికి అభిషేకాలు, రుద్రాభిషేకం బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగల పవనిత బాలకృష్ణ, ఉప సర్పంచ్ రాగుల లతా మహేష్ ,వార్డు సభ్యులు ఫతేపురం మహేందర్, జాగిల్లపురం మహేష్ ,దాసరి గురు బలరాజు, మంత్రి బాగులు ,జూపల్లి గౌరీనాథ్, జూపల్లి కనకరాజు, దాసరి శ్రీశైలం, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

తొలి శాసనసభ్యుడిగా స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధులు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం పేరుని సూర్యాపేట జిల్లాకు నామకరణం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవనంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన 104వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి జయంతిని, వర్ధంతిని ప్రభుత్వ నిర్వహించి, హైదరాబాద్ ట్యాంకు బండి పై కాస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, మహా నాయకుని జీవిత చరిత్రను ముందు తరానికి తెలిసే విధంగా పాఠ్య పుస్తకాలలో వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధర్మబిక్షం ఆశయాలను ముందు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్,




దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, దోరేపల్లి శంకర్, సీనియర్ జర్నలిస్ట్ డేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్ కుమార్, మాజీ కౌన్సిలర్ అనంతల మల్లేశ్వరి, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, సీనియర్ అడ్వకేట్ తలమల్ల హస్సేన్, శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు తొగటి మురళి, గుగులోతు రాజారాం, యూత్ నాయకులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, మహిళ నాయకురాలు దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, రిక్షా యూనియన్ నాయకులు పెన్డ్రా కృష్ణ వాడపల్లి వెంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామి దేవాలయ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 15,15, ప్రభాతవార్త:**

సూర్యాపేట మండలం కేసారంలో ఆదివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి వారి దేవాలయంలో దక్షి ణామూర్తికి మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. తెల్లవారుజాము నుండే స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ గౌడ్ తో పాటు



కాసరబాద్ గ్రామ సర్పంచ్ కోతి గోపాల్ రెడ్డి, దండు మురళీధర్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బత్తుల రంజిత్ గౌడ్, తంగెళ్ల కృష్ణ, బుసిగంపల జానీ, చింత శ్రీను, చింత మట్టయ్య,వెన్న యుగేందర్ రెడ్డి, బుసిగంపల సతీష్, మడ్డి శంకర్, శిరసనగండ్ల శ్రీను,బత్తుల తరుణ్,సంతోష్, బత్తుల వెంకటేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**మోతె, ఫిబ్రవరి 15 ప్రభాత వార్త..**

మండలంలోని గోపతండ గ్రామంలో ఆదివారం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ బిక్కు నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ గుగులోతు రామోజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారుధర్మం, సేవ, సమానత్వం మార్గాన్ని చూపించిన మహానుభావుడు సంత్ సేవాలాల్



మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాలోతు ఈశ్వరి రవి, రేషన్ డీలర్ గుగులోతు సీతారాములు, శ్రీరాములు, బొక్క బాబు, కొర్ర లకుపతి, బగ్గు లాలు ,బాలు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ వ్యాయామ విద్యా సదస్సుకు హాజరైన ఉపాధ్యాయురాలు

**మోతే, ఫిబ్రవరి 15 ప్రభాత వార్త**

..గోవా రాష్ట్రంలోని నావెలివ్ లో నిర్వహించిన అంతర్జాతీయ వ్యాయామ విద్యా-క్రీడా శాస్త్రీయ సదస్సుకు మోతె మండలం లోని మామిళ్ల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలు పనిచేస్తున్న ఎం. రేణుక హాజరయ్యారు. ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు"ఒకే దేశం–ఒకే విధానం–ఒక లక్ష్యం" అనే ప్రధాన అంశంతో రోసరి కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ వేదికగా ఈ సదస్సు నిర్వహించారు.దేశ విదేశాల నుంచి పాల్గొన్న నిపుణులు వ్యాయామ విద్యలో తాజా పరిశోధనలు, ఆధునిక బోధన విధానాలు, క్రీడల అభివృద్ధిపై సమగ్ర చర్చలు జరిపారు. ఈ సదస్సులో ఉపాధ్యాయురాలు రేణుక చురుకుగా పాల్గొని తన అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా గోవా రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి రమేష్ చేతుల మీదుగా ఆమె ప్రశంసాపత్రం అందుకున్నారు. జిల్లాకు, మండలానికి, గ్రామానికి ఇది గర్వకారణమని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు



# నల్గొండ జిల్లాలో కొమటిరెడ్డి బ్రదర్స్ హవా

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 15 (ప్రభాత వార్త):**

నల్గొండ జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయాన్ని సాధించడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తెలిపారు. చండూర్, చౌటుప్పల్, నల్గొండ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలవడం ద్వారా మునుగోడు నియోజకవర్గం సహా మొత్తం జిల్లాలో కొమటిరెడ్డి బ్రదర్స్ నాయకత్వంపై ప్రజల అచంచల విశ్వాసం స్పష్టమైందన్నారు.డా. రేఖ బోయలపల్లి మాట్లాడుతూ, మంత్రి కొమటిరెడ్డి





వెంకటరెడ్డి గారి మాస్, డైనమిక్ నాయకత్వం, సమస్యలపై చూపుతున్న చిత్తశుద్ధి, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అందుతున్న సేవలు కాంగ్రెస్‌కు బలమైన పునాదిగా నిలిచాయని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సుశీల ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల పేదలకు ఆర్థిక మద్దతు, ఆరోగ్య శిబిరాలు, యువతకు ప్రోత్సాహం! ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ప్రయాణం, ..500 గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఫైన్ రైస్, ఆరోగ్యశ్రీ విస్తరణ వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చాయని తెలిపారు. ఈ విజయానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇన్‌చార్జ్ అలోక్, మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు నల్గొండ జిల్లా ప్రజలకు డా. రేఖ బోయలపల్లి కృతజ్ఞతలు తెలిపారు.

## సూర్యాపేట వార్త

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**నూతనకల్.. ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.**



. మండల పరిధిలోని బక్క హేమ్ల తండాలో ఆదివారం సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి బోగ్ బండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నినావత్ సురేందర్ నాయక్ కేతావత్ మాంగత్య రవీందర్ హరిలాల్ చెన్ను రామ్మూర్తి దామోదర్ సురేందర్ శంకర్ మాన్సింగ్ వీరన్న రవి, సైదా నాగు మూడు మోహన్ వీరితో పాటు సేవాలాల్ సేన వివిధ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తాళ్ల సింగారం గ్రామంలో మల్లన్న గుడి ద్వితీయ వార్షికోత్సవం



**నూతనకల్... ఫిబ్రవరి 15 ప్రభాతవార్త..**

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మల్లన్న గుడి ద్వితీయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు, నిర్వహించారుఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు దేవుడికి సమర్పించారు. డప్పుల వాయిద్యాలతో, కోలాటాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగాసర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల శ్రేయస్సు కోసం మల్లన్న స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ వేడుకల్లో యాదవ సంఘం గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 15ప్రభాతవార్త..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్ లో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు. ఎస్ఐ యాదగిరి తెలిపిన ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ముసుకు మోహన్ రెడ్డి (66) పట్టణంలోని హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్నాడు. తంగడపల్లి లోని వ్యవసాయ బావి వద్దకు నిత్యం తన టీవీఎస్ ఎక్సెల్ పై రాకపోకలు సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఆదివారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా తంగడపల్లి రోడ్డులో చౌటుప్పల్ పట్టణ శివారులోని ఎర్ర గోరి వద్ద చౌటుప్పల్ వైపు వస్తున్న యాక్టివా వాహనం టీవీఎస్ ను వెనుక నుండి బలంగా ఢీకొన్నది. ఈ ప్రమాదంలో టీవీఎస్ ఎక్సెల్ పై ప్రయాణిస్తున్న ముసుకు మోహన్ రెడ్డి తీవ్ర గాయాల గురై కింద పడిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి వచ్చి 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ముస్కురాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుకున్నట్లు ఎస్సై యాదగిరి తెలిపారు.

## ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం శివాలయాలు భక్తులతో పోటెత్తాయి గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేశారు ఇంటిల్లిపాదిగా ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు జరిపారు. శివుడికి అభిషేకాలు, శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో 52వ వార్షిక మహాశివరాత్రి మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు జరిపారు. భక్తుల తో అభిషేకాలు గణపతి పూజ ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉప్పల కృష్ణ నివాసం నుంచి అమ్మవారిని అలంకరణ స్వామి వారి అలంకరణ అనంతరం ఎదుర్కోలను నిర్వహించి వేలాదిమంది భక్తుల జయ జయ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఉప్పల వెంకటయ్య గుప్త వెంకటమ్మల దంపతుల కుమారులు ఉప్పల కృష్ణ కుసుమ, అశోక్ కుమార్ పద్మల కళ్యాణం కడుకమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో పట్టణ ప్రముఖులు ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఆలయ ప్రతినిధులు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్త, గుర్రం వెంకటేశం, తూర్పు నరసింహా, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పంతంగి గ్రామంలో హైదరాబాద్ విజయవాడ ప్రధాన జాతీయ



రహదారి పక్కనే వెలసిన పురాతన శ్రీ నాగ మల్లేశ్వర స్వామి శివాలయంలో మహాశివరాత్రి వేడుకలను అత్యంత కనుల పండుగగా నిర్వహించారు. పుణ్య లింగేశ్వర స్వామి ఆలయంలో....వలిగొండ రోడ్ లోని ద్వాదశ జ్యోతిర్లింగాల సహిత శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు గట్టు శంకర్ గురుజీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 8 గంటల నుంచి శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి దివ్య కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం అత్యంత కనుల పండుగ నిర్వహించారు. స్వామి , అమ్మ వాళ్లకు భక్తులు ఒడిబియ్యం సమర్పించారు. రాత్రి 10 గంటల నుంచి సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో వందలాది మంది భక్తులు తరలివచ్చి పుణ్య లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను తిలకించారు.

## రాచకొండను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.**

సంస్థాన్ నారాయణపూర్ మండలం రాచకొండ గ్రామంలో రాచకొండ పర్యాటక ఉత్సవాలు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సతీమణి కోమటిరెడ్డి లక్షి ్మ గారితో కలిసి ఆదివారం పాల్గొన్నారు. చారిత్రక శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచకొండ ప్రాంతం ఎన్నో దశాబ్దాల క్రితమే ఒక రాజ్యానికి రాజధాని కేంద్రంగా వెలసిల్లిందని, ఈ ప్రాంతమంతా నాటి నుండే శైవ క్షేత్రాలతో ఆధ్యాత్మికతను సంతరించుకుందని గుర్తు చేశారు. శైవం విరాజిల్లిన ఈ



ప్రాంతం లో నాటి చారిత్రక ఆధ్యాత్మిక శోభను మళ్లీ తిరిగి తీసుకురావడానికి నా సాయశక్తులా కృషి చేస్తానన్నారు. రాబోయే కాలంలో రాచకొండ ప్రాంతాన్ని చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. వేడుకల్లో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## ధర్మభిక్షం ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలి

**మోత్కూర్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త;**



బొమ్మగాని ధర్మ బిక్షం తన రాజకీయ జీవితంలో పదవుల కంటే ప్రజా సేవయే మిన్నగా భావించారని, గీతా పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య అన్నారు. ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గౌడ సంఘం భవనములో బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 104వ జయంతి వేడుకలను గీత పనివారల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ, ధర్మభిక్షం గీత కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారికి వృత్తిపరమైన భద్రతను కల్పించడంలో ధర్మభిక్షం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. నల్గొండ జిల్లా నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా ఎన్నికై ఐదు దశాబ్దాల పాటు తన రాజకీయ జీవితంలో పదవుల కంటే ప్రజా సేవకే అంకితమయ్యారని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి, కార్మికుల సంక్షేమానికి ఆయన వేసిన పునాదులు నేటికీ ఆదర్శప్రాయమని, అటువంటి మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్యతో పాటు వివిధ సంఘాల నాయకులు బైరు లింగయ్య, ఎడ్ల పురుషోత్తం, గంగాదేవి చంద్రయ్య, గొలుసుల యాదగిరి, తాడూరి లక్షీ ్మ నర్సయ్య, ఎడ్ల రాము, నిలిగొండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**



మండలంలోని రాముని గుండ్ల తండా గ్రామంలో సంత సేవాలాల్ 287వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు సద్గురు సంతు సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. విద్యా వైద్యరంగం తో పాటు రాజకీయ రంగంలో ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, సర్పంచ్ బానోత్ గోపి నాయక్, ఉపసర్పంచ్ శ్రావణి శ్రీనివాస్ నాయక్ లతోపాటు మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఉమామహేశ్వరుల కళ్యాణ మహోత్సవం

**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని అక్కన్న మాదన్న ఆలయాల్లో గల శివాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దండం అనిత ప్రభాకర్, ఈవో రుద్ర వెంకటేశం, కందాడి రవణమ్మ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, చెవుల భవాని కరుణాకర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, శ్రీనివాస్, వేణుగోపాల్, గాండ్ల రమేష్, నాగమణి, మునిగళ్ళ కృష్ణ, వెంగళ రాజశేఖర్ రెడ్డి, దండెం జహంగీర్, కందాడి వెంకటరామిరెడ్డి, ఎలిమినేటి స్వామి రెడ్డి, భూపాల్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పచ్చిమట్ల బాలరాజ్, సంజీవ, రవి సింగ్, మూలస్వామి, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మోతె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.**



.మండల వ్యాప్తంగా శివాలయాలలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పాలాభిషేకం, రుద్రాభిషేకం, కార్యక్రమాలు నిర్వహించగా భారీగా భక్తులు పాల్గొన్నారు. కూడలి సంగమేశ్వర దేవాలయంలో సుమారుగా 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు . శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని శివుని ఆశీస్సులు పొందారు. భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ రాత్రి అంతా జాగరణ చేశారు. మండల వ్యాప్తంగా వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో విజయవంతంగా సాగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మవత్ మల్సూర్ నాయక్, మాజీ సర్పంచ్ పొనుగోటి నరసింహారావు, ఆలయ పూజారులు వేదం పురుషోత్తమ రావు, వేదం హరి ప్రసాద్, గ్రామ పెద్దలు ప్రభాకర్ రావు, వార్డ్ మెంబర్స్ ,తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు ఉచిత శిక్షణా కార్యక్రమం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 15ప్రభాత వార్త**

మహిళలకు, స్వయం కృషితో స్వయం ఉపాధి పొందెందుకుఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమంను భారత కమ్యూనిస్ట్ పార్టీ. సీపిఐ (ఏం )మండల శాఖ ఆధ్వర్యంలో, మండల కేంద్రం లోని, అమరవీరుల స్మారక భవనంలో, ఫిబ్రవరి 19 నుంచినిర్వహిస్తున్నట్లు, ఆసక్తి కలిగిన మహిళలు ఈ నంబర్ ను 9704466916 సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సీపీఎం నాయకులు పుల్లెం ల శ్రీకర్, దేవిరెడ్డి అశోక్ రెడ్డి తెలిపారు.

## చిన్న రావులపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన నాయకులు

**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**



మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని గ్రామ సర్పంచ్ కొమిరి శ్రీకాంత్ యాదవ్ సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ పోలమోని భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కుందూరు రఘువీర్ రెడ్డి

**నేరేడుచర్ల ఫిబ్రవరి15 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా నల్గొండ పార్లమెంటు సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి నమోదు చేసుకున్నారు. ఆయన ఈనెల 16 నజరుగనున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకోనున్నాడు. మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశానుసారం ఆయన ఎంపీ రఘువీర్రెరెడ్డి నేరేడుచర్లకు రానున్నాడు.

## రాష్ట్రంలో పాడిపంటలు పుష్కలంగా లభించాలి

**మంత్రి వలమాద ఉత్తమకుమార్ రెడ్డి**



**మేళ్ళచెర్వు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం తొలి అభిషేక ములలో పాల్గొన్న మంత్రివర్యులు నలమాద నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పాడిపంటలు పుష్కలంగా లభించాలని సకాలంలో సరియైన వర్షాలు కురవాలని అన్ని ప్రాజెక్టులు, జలాశయములు పుష్కలంగా నీటితో నిండాలని భారీస్థాయిలో అధిక దిగుబడితో పంటలు పండాలని తెలంగాణ రాష్ట్రం దినాభివృద్ధి చెందాలని ప్రజలంతా సుఖ సంతోషములతో ఆయురారోగ్యములతో జీవించాలని శివపార్వతులను మొక్కుకొని ప్రార్థించానని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, జాతరకమిటీలసభ్యులు, వివిధశాఖల అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలని సర్పంచ్ యరగాని రాధా నాగరాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామపంచాయతీలో నర్సరీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సంచుల్లో మట్టిని నింపి విత్తనాలను విత్తే కార్యక్రమం చేపట్టారు. నాణ్యమైన విత్తనాలు నాటి,లక్ష్యానికి అనుగుణంగా పూలు,పండ్ల మొక్కలను పెంచాలని సిబ్బందికి సూచించారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య ,వార్డు మెంబర్లు,ఫీల్డ్ అసిస్టెంట్,ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## ఖురాన్ షరీఫ్ కంఠస్థం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ పట్టణం లోని ఉస్మానియా మసీదు లో ముఫ్తీ మహమ్మద్ గౌస్ ఉద్దీన్ అధ్యక్షతన మదర్సదారుల్ ఉలుం మహ మ్మదీయ స్కూల్లో హిఫ్జ్ ఖురాన్ కరీమ్ సమావేశం ఆదివారం పలువురు ముస్లిం మత పెద్దల తో చుట్టు పక్కల గ్రామాల ముస్లింల తో నిర్వ హించి ముఖ్య అతిథిగా విచ్చేసిన హజరత్ మోలానా మహమ్మద్ అన్వర్ సాహెబ్ గంగోహి ద్వారా ఖురాన్ కంఠ స్థము చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి విద్యార్థుల ను సన్మానించారు. అనంతరం హజరత్ మోలానా మహమ్మద్ అన్వర్ సాహెబ్ గంగోహి మాట్లాడుతూ నేటి సమాజంలో చెడుకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన ఆచరించిన విధంగా దైవచింతన తో సన్మార్గంలో జీవించాలని రాబోయే పవిత్ర రంజాన్ మాసం లో భువి నుంచి దివికి దైవ దూతల ద్వారా పంపిన ఖురాన్ షరీఫ్ గ్రంథాన్ని అత్యధికంగా పటించాలని, దానధర్మాలు అత్యధికంగా చేయాలని పేర్కొని ప్రత్యేక దువా చేసారు. ఈ కార్యక్రమం లో అరబ్బీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు హబీబ్ రష్ది ముస్లిం మత పెద్దలు హజరత్ మోలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ రష్ది హాఫిజ్ లు మహమ్మ ద్ నిజాముద్దీన్ సాహెబ్ మహమ్మద్ అబ్దుల్ అజీజ్ సాహెబ్, హజ్రత్ మోలా నా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ హజరత్ మోలానా అబ్దుల్ రహీం సాహెబ్, మోలానా మహ మ్మద్ జాకీర్ సాహెబ్ హాఫిజ్ అబ్దుల్ రహీం సాహెబ్, ఇస్మా యిల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ముని శివాలయంకి పోటెత్తిన భక్తులు

### దేవరచర్ల ముని శివాలయం

**చందంపేట ప్రభాత వార్త ఫిబ్రవరి 15**





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకున్న చందంపేట మండల మరియు ఇతర ప్రాంతాల నుండి భక్తులు ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో ఆలయ పరిసరాలన్నీ మారు మోగించారు ఆదివారం తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయానికి పోటెత్తిన భక్తులు తమ ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయం వద్ద భారీ క్యూ లైన్లు పురాతన శివాలయం తో పాటు చుట్టుపక్కన ప్రసిద్ధి క్షేత్రాల వద్ద భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి బార్లు తీరారు ఉపవాస దీక్షలతో ఉన్న మహిళలు పురుషులు శివలింగాన్ని అభిషేకం కాలు అర్చనలు చేసి మొక్కులు తీర్చు కుంటున్నారు చందంపేట మండలం దేవరచర్ల ముని శివాలయం లో అధిక సంఖ్యలో బారులు తీరిన భక్తులు నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని ఉంది దీన్ని తెలంగాణ అరకు అంటారు ఇక్కడ ప్రకృతి సోయగాలు మనల్ని మరో లోకంలో తీసుకువెళ్తాయి దేవరకొండ నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామం దేవరచర్ల ఇక్కడ నుంచి 5 కిలోమీటర్లు నడక ద్వారా మునిస్వామి గట్టుకు చేరుకోవచ్చు మునిస్వామి గట్టులో కొండలపై నుంచి జలపాతం జలవారే చోటు శివలింగం కొలువై ఉంది ఇక్కడ ఒక ప్రత్యేకత ఉంది ఈ ఆలయంలో శివలింగం నీటితో అభిషేకం ఎప్పుడు జరుగుతూనే ఉంటుంది ఇక్కడ 100 ఏళ్ల నాటి పురాతనమైన ఆలయం కూడా ఉంది ఈ ఆలయం పక్కనే ఓ సురంగ మార్గం కూడా ఉంది అయితే ఈ నిర్మాణం ఎప్పటివో ఎవరికి తెలియదు ఇక్కడ ఉండే గిరిజనులకు మాత్రం మా తాత ముత్తాతల కాలం నుంచి ఈ శివాలయం జలపాతం ఉందని చెబుతున్నారు దేవరచర్ల గ్రామానికి చెందిన కేతావత్ గోపాల్ అనే వ్యక్తి 70 ఏళ్ల క్రితం పశువులు మేపుతున్న క్రమంలో ఈ శివలింగాన్ని చూశారు ఆనాటి ఆ ప్రాంతంలో గిరిజనులే దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నారు ప్రతిఏటా శివరాత్రి ఏకాదశి పర్వదినమున మునిస్వామి గుట్టలో ఇక్కడ గిరిజనులు గోపాలబావోజి పూజలు నిర్వహిస్తారు ఈ జాతర గుట్టపైకి వందల సంఖ్యలో భక్తులు వచ్చి పూజలు నిర్వహిస్తారు మిగతా సందర్భాల్లో మునిస్వామి గుట్టకు ఎవరూ రారు నిర్మాణంగా ఉండే ఈ ఆలయానికి పవిత్రంగా భక్తులు వెళ్తే అక్కడ కందిరీగలు గబ్బిలాలు హాని చేస్తాయని ఇక్కడ గిరిజనులు చెప్పుతారు దేవరకొండ ఖిల్లా ను 13వ శతాబ్దంలో రేచర్ల పద్మనాభ వంశానికి చెందిన రాజులు పాలించారు ఇక్కడ శివాలయంలో చెక్కిన పద్మలను బట్టి ఈ నిర్మాణం పద్మనాభకాలం నాటిది తెలుస్తుంది అయితే కాలక్రమమైన ఆలయం శిలదీకరణ వ్యవస్థకు చేరుకుంది చెట్లు విరిగిపడడంతో ఆలయం కొంతమేరకు కూలిపోయింది శివలింగాన్ని జలదారుల అభిషేకించి దృశ్యం ఎంతో రణనీయంగా ఉంటుందని జలదారులు ఉంటుంది కొండల నుంచి జాలు వాడుతున్న నీటి పరవళ్ళు ఎప్పుడు నేరుగా శివలింగాన్ని అభిషేకిస్తూనే ఉంటాయి మునిస్వామి ఆలయాన్ని గుట్ట కింద భాగం లో నిర్మించారు ముందు స్తంభాలు మాత్రమే నిలబెట్టి వెనక భాగంలో కొండలోనే తొలిచి ఆలయాన్ని మళ్ళించారు నిర్మాణంలో వాడిన చతురస్రాకార ఇటుకలు కేవలం 200 నుంచి 300 గ్రాముల బరువు మాత్రమే ఉండడం ఆశ్చర్యకరమైనది మునిస్వామి గుట్టలో శిథిలా వ్యవస్థకు చేరిన మరొక ఆలయం ఆనవాళ్లు కూడా ఉన్నాయి ఇక్కడ శివలింగం చుట్టూ చిన్న సైజులో మరో 18 శివలింగాలు ఆకారంలో ఉంటాయి ఆలయం పక్కనే ఒక గృహ లాంటి నిర్మాణం ఉంది ఇక్కడ నుంచి శ్రీశైల సొరంగం మార్గం ఉందని స్థానికులు చెబుతుంటారు హైదరాబాద్ నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరకొండకు 45 కిలోమీటర్ దూరంలో ఉన్న నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ అందాలు నవ్వించు చేస్తాయి కృష్ణ పరివాహక ప్రాంతాల తీరనంత గుట్టల పైన ఎన్నో గిరిజన తండాలు కనిపిస్తాయి ఈ ప్రాంతం అభివృద్ధికి పరిస్తే తెలంగాణ టూరిజం మరింత పెరుగుతుందని రోడ్డు మార్గం ద్వారా హిందూ సదుపాయాలు ఏర్పాటు చేస్తూ ఈ ప్రకృతి అందాలను తిలకరించేందుకు పెద్ద సంఖ్యలో టూరిస్టులు వస్తారు

## భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**





హుజూర్నగర్ పట్టణంలోని పార్వతి సహిత భీమలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని భక్తులు ఆదివారం తెల్లవారు జామునుంచి వేలాదిగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మహా శివుని కి మహాన్యాస పూర్వక రుద్రాభి షేకం, గణపతి పూజ, పుణ్యాహ వచనం ఇతర పూజా కార్యక్ర మాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాస శర్మ, దేవుల పల్లి సుబ్రహ్మణ్య శర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## సంత్ మహారాజ్ సేవాలాల్ కృషి చిరస్మరణీయం

**చింతలపాలెం ప్రభాత వార్త ఫిబ్రవరి 15:**

బంజారా జాతి ఆరాధ్య దైవం, మహనీయ సంఘ సంస్కర్త అయినా సంతు మహారాజ్ సేవాలాల్ కృషి సేవలు చిరస్మరణీయమని గ్రామ సర్పంచ్ లకావత్ సైదులు అన్నారు. ఆదివారం మండలంలోని పీక్ల నాయక్ తండ నందు సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతిని సన్మార్గంలో నడుపుతూ, సామాజిక చైతన్యం కలిగించిన మహనీయుడని కొనియాడారు. బంజారా జాతి ఐక్యతకు ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని మాట్లాడారు. జయంతి వేడుకల్లో గ్రామ ఉపసర్పంచ్ ధరావత్ రమ్య కోటేష్, గ్రామ పెద్దలు లావుడియా బద్రీయ, నాగరాజు, లక్ష్మీపతి, కోటేష్, గోపి, గోరియా, సైదా, వెంకటేష్, సేవా తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా మండలం లోని, నక్కగూడెం, కొత్తగూడెం తండా, ఎర్రకుంట తండా, గాంధీనగర్ తండా గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో బంజారాలు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.



# శంభో శివ శంభో

**శివనామస్మరణలతో మార్మోగిన పుణ్యక్షేత్రాలువేకువ జామున నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులుయాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రంతో పాటు స్వర్ణగిరికి భారీగా తరలి వచ్చిన భక్తజనంఆధ్యాత్మిక భక్తి భావాన్ని చాటుకున్న భక్తులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలుకిటకిటలాడుతున్న శైవ క్షేత్రాలు శివుడికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా యాదాద్రి-భువనగిరి జిల్లాలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రాలు భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. వేకువజామున 3 గంటల నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని శివనామస్మరణలతో పరమేశ్వరుని ఆరాధించారు. జిల్లాలోని శైవాలయాలు ఓం నమఃశివాయ హర హర మహాదేవ నినాదాలతో మార్మోగి భక్తి పరవశాన్ని చాటుకున్నాయి.

### యాదాద్రి, స్వర్ణగిరికి భారీగా తరలివచ్చిన భక్తులు.

.యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రంతో పాటు భువనగిరి సమీపంలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి, శివాలయాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే దర్శన క్యూలైన్లు ఆలయ ప్రాంగణం దాటి ప్రధాన రహదారుల వరకు విస్తరించాయి. జిల్లాతో పాటు పరిసర జిల్లాలు, హైదరాబాద్ నగరం నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.

### ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలతో భక్తి వెల్లువ.

..శైవాలయాల్లో అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, లింగార్చనలు, లఘు రుద్రాలు నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీరు, గంగాజలంతో శివలింగానికి అభిషేకాలు చేస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనేక మంది భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి రాత్రి జాగరణ చేసి శివపూజల్లో పాల్గొన్నారు.

### ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు.

.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరికీ శివుని ఆశీస్సులు కలగాలని ఆకాంక్షి ంచారు.

### భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, ప్రసాదం పంపిణీ, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేశారు. పోలీస్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షి ంచారు

ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడిన పుణ్యక్షేత్రాలు...మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలన్నీ విద్యుద్దీపాలతో అలంకరించబడి ఆధ్యాత్మిక కాంతులతో వెలిగిపోయాయి. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి పరమేశ్వరుని కృప కోరుకున్నారు. శివనామస్మరణలతో జిల్లాలోని పుణ్యక్షేత్రాలు భక్తి తరంగాలతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.శివుని కటాక్షంతో జిల్లాలో భక్తి భావం పరాకాష్టకు చేరుకుని మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. .

## నేడు స్వర్ణగిరి దేవాలయంలో గిరి ప్రదర్శన

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



: భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి దేవాలయంలో సోమవారం శ్రావణ నక్షత్రం సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని గిరి ప్రదర్శన ఉన్నందున అధిక సంఖ్యలో హాజరయ్యే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు హిందూ సంప్రదాయ వస్త్రాలను ధరించి గిరి ప్రదర్శన, నిత్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు. అనంతరం నిత్య అన్న ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ అధికారులు సూచించారు.

## వైభవంగాభక్తుల రద్దీ మధ్య ఉమామహేశ్వర కళ్యాణం వేడుకలు

**గుండాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

: గుండాల మండలం నూనెగూడెం గ్రామంలోని వినాయక కుమారస్వామి, నవగ్రహ, నందీశ్వర, ప్రసన్నాంజనేయ స్వామి సమేత ఉమామహేశ్వర దేవాలయంలో ప్రధమ వార్షిక వారోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూనెగూడెం సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.ఉత్సవాల సందర్భంగా ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఆంజనేయ స్వామి పూజ, హోమగుండ పూజ, నవగ్రహాల పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది.తదుపరి ఉమామహేశ్వర స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు, మంగళవాయిద్యాలతో స్వామివారిని ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఉమామహేశ్వర కళ్యాణోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా



నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకుని పుణ్యఫలాన్ని పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అండెం సంజీవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మద్దేపురం కొండమ్మ-పరశురాములు, అండెం వెంకటరెడ్డి, ఆలేటి కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గన్న సురేందర్ రెడ్డి, కార్యదర్శి అండెం రాజశేఖర్ రెడ్డి, మలిపెద్ది మధుసూదన్ రెడ్డి, కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవాల విజయవంతానికి సేవాసమితి సభ్యులు, గ్రామ యువత విశేష కృషి చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ వారోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయని గ్రామ పెద్దలు తెలిపారు.

## నేడే మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**మోత్కూరు ఫిబ్రవరి 15 ప్రభాతవర్త**

; మోత్కూర్ మున్సిపాలిటీలో నేడు జరగనున్న నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం కోసం ఇప్పటికే వేదికను సిద్ధం చేసినట్లు తెలిపారు.ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియ కూడా నిబంధనల ప్రకారం కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ వేడుకకు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయాన్ని ముస్తాబు చేశారు.

## మేళ్లచెరువు శ్రీ స్వయంభులో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### పాల్గొన్న మంత్రి ఉత్తమ్.....
### లక్షమంది భక్తులతో మారుమ్రోగిన ఆలయం....



### ఓంనమ: శివాయ నామస్మరణ

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రమైన మహా శివరాత్రి ఆదివారం తెల్లవారుఝామున 4గంటలకు ఆలయానికి వచ్చిన నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల రాష్ట్రమంత్రివర్యులు సలమాద ఉత్తమ కుమార్రెడ్డికి ఆలయఆర్చకులు ఆలయ మర్యాదలతో వేద మంత్రములతో సాంప్రదాయంగా, శాస్త్రోక్తంగా పూర్ణకుంబస్వాగతం పలికారు. తదుపరి మహాశివరాత్రి తొలి అభిషేకమైన జలాభిషేకం, పాలాబి .షేకం, పంచామృతాభిషేకం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు ఉత్తమ్ సారధ్యంలో వేదపండితులు వేదపటనముతో అత్యంత ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి సహస్రనామ కుంకువ ార్చనలు నిర్వహించారు. శివపార్వ తులకు మంగళ హారతులను ఇచ్చారు. తదుపరి మంత్రి ఉత్తమ్ను ఆలయ మర్యాధలతో ఆశీర్వదించి సత్కరి ంచారు. బిల్వార్చనలు, మహాలి ంగార్చన, గణపతిహోమము, చండి ఎ ోమము, రుద్రహోమములు మహాశి వరాత్రి ప్రత్యేకపూజలు మేళతాళ ములతో వేదమంత్రోచ్చరణతో కన్నులపండువగా జరిగాయి. మామిడి, అరటి తోరణాలతో, పూలమాలలతో దేవాలయమును గొప్పగా అలంకరించారు. లైటిం ప్రభలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, వివిధ కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. లైటింగ్ ప్రభల గ్రామోత్సవం అనంతరం మేళతాళములతో, భజనకోలాటములతో అన్ని ప్రభలను ఆలయము వద్దకు చేర్చారు. తిరుమల, తిరుపతి కళ్యాణ మండపములో భారీస్థాయిలో అన్నప్రసాద వితరణ, ఆలయపురవీధులలో పెద్దసంఖ్యలో బొమ్మల. మిటాయిల దుకాణములు, రంగులరాట్నములు, వీల్చైర్ సర్కసులు, ఇంకా అనేక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణము అంతా కళకళలాడుతున్నది. అడిషనల్ ఎస్.పి. రవీంధ్రరెడ్డి, డి.యస్.పి. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పటిష్టబందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ భాస్కర్, రాష్ట్రస్థాయి పారిశ్రామికవేత్త పోశం నర్సిరెడ్డి, స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి. ఆలయచైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాక్రిష్ణమూర్తి శర్మ శివవిష్ణువర్ధనశర్మ, శివ దనుంజయశర్మ, భానుకిరణ్శర్మ, సాయిమహేశ్ శర్మ, ఆర్.డి.ఓ. శ్రీనివాసులు, తహశీల్దార్ నూకల రాజేందర్రెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్ అలీ, మహ్మద్ అబుల్ఫరీద్, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అన్ని శాఖల అధికారులు, ధర్మకర్తలు, జాతరకమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, అతిభారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

పరమశివుడు ఆశీస్సుల తో ప్రతి ఒక్కరి కి మేలు జరిగి సుభక్షంగా ఉండాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం లో శివరాత్రిని పురస్కరించుకొని భక్తులకు దేవాలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చైర్పర్సన్ తిరుపతమ్మ, సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం



గొప్పదని దైవభక్తితో మెలిగి సోదర భావం తో జీవించాలన్నారు. పంటలు బాగా పండాలని రైతులకు మేలు జరగాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని ఉద్యోగు లకు కార్మికులకు కర్షకులకు చేసే పనిలో విజయం సాధించాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఆనందంగా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ అభిషేకాలు శివపార్వతుల కళ్యాణానికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పందిరి వెంకటరెడ్డి, గుండు శ్రీను, గడ్డం మల్లేష్ యాదవ్, పల్లపు శ్రీను, గుండు విజయరామారావు ,పందిరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు శ్రీను, ఎలక రామిరెడ్డి , అంజయ్య, మేరే దనయ్య ,దున్న లింగయ్య, ఉపేందర్ ,కాసాని వెంకటేష్ ,శ్రీను, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**. కోదాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

బంజారాల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కు చెందిన నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం, దాహంతో ఉన్నవారికి నీరు ఇవ్వాలని, దారి తప్పిన వారికి సరైన మార్గం చూపించాలని, సహాయం కోరినవారికి అండగా నిలవాలని సేవాలాల్ మహారాజ్ బోధించారన్నారు. క్షణాల్లోనే మాటలు ఖండాంతరాలకు చేరుతాయని, భవిష్యత్తులో నీళ్లను కూడా డబ్బుతో కొనాల్సిన పరిస్థితి వస్తుందని, ఎడ్లు లేకుండానే బండ్లు నడిచే కాలం వస్తుందని ఆయన ముందే చెప్పినట్లు వివరించారు. సేవాలాల్ మహారాజ్ మహిమలపై అనేక కథనాలు ఉన్నాయని, ఆయన జీవితం యావత్ సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. గోర్బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చాలని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని పార్లమెంటులో ప్రతిష్ఠించాలని, ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని బంజారా నాయకులు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించి,



ప్రభుత్వ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బంజారా నాయకులు, యువకులు పాపా నాయక్, కోటియా నాయక్, రాజు నాయక్, రవి నాయక్, యువ నాయకుడు నాగేందర్ నాయక్, యువ నాయకుడు రాము నాయక్, రాజు నాయక్, నవ చైతన్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివాలయాలు, శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలలో వేడుకలను భక్తులు కనుల విందుగా తిలకించారు. శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ తదితరులు శాస్త్రోక్తంగా మంత్రోచ్చారణల నడుమ కళ్యాణాన్ని చేశారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. రత్నవరం, సిరిపురం, రామాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, నారాయణపురం, తెల్లబెల్లి తదితర గ్రామాలలో కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. అభిషేకాలు చేపట్టారు. శివుడు మహాశివరాత్రి రోజు లింగాకారంగా ఉద్భవించడంతో భక్తులు వేడుకల్లో పాల్గొని మహాశివరాత్రి ప్రాధాన్యతను తెలుసుకున్నారు. సిరిపురంలో ఆలయ అర్చకులు చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ఘనంగా ఎర్ర జగన్ జన్మదిన వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్థాలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర జగన్ జన్మదిన వేడుకలు ఆదివారం పలు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు భావండ్లపల్లి చెన్నయ్య, చింతపల్లి గ్రామ ఉపసర్పంచి రెహానా సిద్ధిక్ బాబ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య, చెట్టిమల్ల ప్రశాంత్, గోవింద గిరి, గోవింద్ రవి, వీణమోని బిక్షమయ్య, వెంకటేష్, యాదయ్య, బినమోని ఇదయ్య, గార్లపాటి వెంకటయ్య, కురుమేటి అయోధ్య, పెంటయ్య, నాగరాజు ,శ్రీను, ఏర్పుల దేవలయ, కంబాలపల్లి రామకృష్ణ, పల్లెటి యాదయ్య, అరేకంటి జగన్, మాసని సైదులు, భోగరాజు మధు, సిద్ధ కృష్ణయ్య, ఇటుకల రాములు, పోలే శేఖర్, బండి సైదులు, కొప్పుల శ్రీను, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



**నడిగూడెం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

ఎక్లాస్ఖాన్‌పేట తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి ధరావత్ వరలక్ష్మి ,వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డ్ సభ్యులు ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఆయన బోధించిన సత్యం, ఐక్యత, సామాజిక న్యాయం, గిరిజన సమాజ అభివృద్ధి వంటి విలువలను స్మరించుకున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ గిరిజన సమాజ ఆత్మగౌరవం, విద్యాభివృద్ధి, సామాజిక సమగ్రత కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ సిద్ధాంతాలు మార్గదర్శకమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భక్తి భావంతో భోగ్ భండారో కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామస్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు ధరావత్ అమరు, లావుడ్య కౌసల్య, ధరావత్ మదార్, బానోతు శివ, గ్రామ పెద్దలు ధరావత్ లాలు, బంగారు, బానోతు వెంకన్న, భూక్య వెంకన్న, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుక గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావం సాంస్కృతిక గౌరవాన్ని ప్రతిబింబించింది.

## శివోహం... శివోహం...

**కోదాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని దేవాలయాల్లో ఉన్న శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో మారుమోగాయి. తెల్లవారుజామున నుండే అన్ని శివాలయాలలో భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం లో ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, కోదండ రామాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంలోని శివాలయాలకు భక్తులు తెల్లవారుజామునే శివుడికి అభిషేకాలు జరిపి దేవాలయాల్లో జ్యోతులను వెలిగించి పూజలు నిర్వహించారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఆలయాల కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు.

## ఘనంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**అనంతగిరి ఫిబ్రవరి 15 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో బంజారాల ఆరాధ్య సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఆదివారం స్థానికులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బంజారాల నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు నాయకులు మాట్లాడుతూ బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశదిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు. అహింసా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా సిద్ధాంతానికి పునాదులు వేశారని వెల్లడించారు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధికి, సంస్కృతి, సాంప్రదాయాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఇంకెక్కడా జరపడం లేదంటే ఇది మన రాష్ట్ర గొప్పతనమని కొనియాడారు.

## చింతకుంట్ల శివాలయంలో ప్రత్యేక పూజలు

### ... పాల్గొన్న డాక్టర్ వేణుధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:**

చింతకుంట్ల గ్రామంలోని శివాలయంలో శివరాత్రి పర్వదినంను పురస్కరించుకుని ఆదివారం టీపీసీసీ సభ్యులు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ వేణుధర్‌రెడ్డి ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో సాగాయి. ఈ సందర్భంగా ఆయన స్వయంగా భక్తి శ్రద్ధలతో అభిషేకం చేసి శివుడిని ప్రార్థించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని వేణుదర్ రెడ్డి కోరుకున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఐక్యతకోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వియన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి పారవశ్యంతో కొనసాగింది.

# కనుల పండుగగా శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి కళ్యాణం

**శివ నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు**

చింతలపాలెం (ప్రభాత వార్త ) ఫిబ్రవరి 15:





మండలంలోని చింత్రియాల గ్రామంలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ఆదివారం కనుల పండుగగా జరిగాయి. ఉదయం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి వారికి

పుణ్యాహం, సుప్రభాత సేవ, విశ్వక్షేణ పూజ, రక్షాబంధనం, అఖండ దీపారాధన, అభిషేకములు నిర్వహించారు. సాయంకాలమున శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి వారికి భక్తుల నడుమ అర్చకులు కొడవటి గంటి లింగేశ్వరరావు, పురోహితులు, యాగ్నికులు ఇనుపకుతికెలా ఆంజనేయ శాస్త్రి, ఆంజనేయ శర్మ చేతుల మీదగా కళ్యాణ మహోత్సవం నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణ వేడుకల్లో ఆలయ చైర్మన్ కొంకాయల సందీప్ రెడ్డి దంపతులు, మూలగొండ శివారెడ్డి దంపతులు, మూలగుండ్ల గోపిరెడ్డి దంపతులు, మూలగుండ్ల బస్విరెడ్డి దంపతులు, పలువురు దంపతులు పీఠలపై

కూర్చొని భక్తి శ్రద్దలతో స్వామి వారి ఆశీస్సులకు పాత్రులయ్యారు. రెండవ రోజు జరిగిన ఈ వేడుకల్లో గ్రామం అంతా పండుగా శోభ సంతరించుకుంది. ప్రత్యేకంగా శివరాత్రి కావడంతో భక్తులు పలికిన శివ నామస్మరణతో ఆలయాలు మారు మ్రోగాయి. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. సాయంకాల సమయంలో ఆలయ ప్రాంగణంలో మహిళలకు మ్యూజికల్ తో కూడిన కుర్చీ ఆటను నిర్వహించారు. ఆసక్తితో మహిళలు పాల్గొని ఆడారు. ఈ ఆటను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు ప్రారంభించారు. నేటి నుండి ఎద్దులు బండలాగుడు ప్రదర్శనలు, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు భక్తులు తెల్లవారుజామునే తల స్నానాలు చేసి, ఆలయాలకు వెళ్లి శివ నామస్మరణతో, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. శివరాత్రి రోజున గ్రామాలన్నీ పండగ శోభ సంతరించుకున్నాయి.

# కల్లు గీత కార్మికుల ధర్నా విజయవంతం చేయాలి

చండూరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:





క ా డ ా

ఈ నెల17న ఇందిరాపార్క్ వద్ద జరిగేగీత కార్మికుల నిరాహార దీక్షకు వేలాదిగా తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం చండూరు అధ్యక్షులు తాంధారి యాదయ్యగౌడ్, కార్యదర్శి మొగుదాల వెంకటేష్ పిలుపునిచ్చారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి 5000కోట్లు కేటాయించాలని,కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీత కార్మికులు తరలి రావాలని అన్నారు.ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు.గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారని,అవి విడుదల చేయలేదని,కేవలం 17కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారన్నారు.ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా నిధులు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని,పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పి.పెంచకపోగా ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని ఆరోపించారు.ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అనేకసార్లు అధికారులకు,మంత్రుల దృష్టికి తీసుకుపోయామని తెలిపారు.గతంలో అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు,వేలాదిమంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించామని,అయినా ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించడంలేదని అన్నారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకుందని ఈ కార్యక్రమంలో గీత కార్మికులు,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

## ప్రత్యేక పూజలు చేసిన.

## అదనపు కలెక్టర్ వేణు

ఓదెల,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పురాతన శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో అలాగే మండలంలోని వివిధ గ్రామాల దేవాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుండే ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు శ్రీ మల్లికార్జున స్వామి ని దర్శించుకోవడానికి ఆలయానికి ఉదయం నుండే అధిక సంఖ్యలో వచ్చిన అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు ఆలయానికి వచ్చిన అదనపు కలెక్టర్ వేణు, ఇతర విఐపి లకు ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ఆలయ ఈవో బి సదయ్య, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రధాన అర్చక బృందం ఆధ్వర్యంలో విఐపి లు స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు , అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు వారికి తీర్థప్రసాదాలు అందించారు ఆలయ చైర్మన్ మొండయ్య,ఈవో బి సదయ్య ఆలయానికి వచ్చిన విఐపి లను శాలువాళ్ళతో సన్మానించి స్వామివారి చిత్రపటాలను అందజేసినారు అలాగే దంపతులుగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు స్వామివారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు అదేవిధంగా వివిధ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు మండలంలోని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంతో పాటు ఓదెల, పోత్కపల్లి, గుంపుల వివిధ గ్రామాలలో ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు

# బంగారిగడ్డ ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



చండూరురూరల్,ఫిబ్రవరి,ప్రభాతవార్త:

బంగారిగడ్డ ప్రీమియర్ లీగ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు.ఈనెల21నుండి ఈ క్రికెట్ పోటీలు ప్రారంభమవుతున్నాయి. కాగా గత4 సంవత్సరంలుగా ఈ టోర్నమెంట్‌ని దిగ్విజయంగా నిర్వహిస్తూ ఉండగా,5వ సీజన్‌లో కూడా గ్రామాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి,యువతలో నైపుణ్యాలను గుర్తించడానికి ఈ టౌర్నమెంట్ ఎంతో ఉపయోగపడుతుందని క్రీడలకు, క్రీడాకారులుకు ఎప్పుడు ప్రోత్సాహం ఇస్తానని ఎమ్మెల్యే అన్నారని ఆర్గనైజింగ్ మెంబెర్స్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లగూడెం మాజి సర్పంచ్ సాపిడి రాములు,టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మాదగోని అరుణ్ గౌడ్,సుంకరి వెంకన్న,దీపు,పల్లె రాజు,రవి,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గేదెలను తరలిస్తున్న డీసీఎంపై కేసు



కొండమల్లేపల్లి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం సంత కావడంతో అంగడి నుండి పరిమితికి మించి 20గేదెలను ఒకదానిపై ఒకటి వేసి తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఎస్ఐఅజ్మీర రమేష్ అట్టి డిసిఎంను పట్టుకొని డ్రైవర్‌తోపాటు పశువుల యజమాని ఎస్.కె శంషుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# శివలింగానికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు



కొండమల్లేపల్లి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయం,నల్లగొండరోడ్డులోగల అర్ధనారీశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజామునుండే అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి శివలింగానికి శివార్చనలు,అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజారులు పాలగణపతిశర్మ,పాల సదాశివశర్మ,డేరం జయప్రకాష్‌శర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మలు వేదమంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో చేపల్లి సంధ్యారాణి నరేందర్,అలుగుల రామసాల్‌రెడ్డి,కట్ల నర్సి రెడ్డి,నీల విజయ్,భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గుర్రాల దండి సమీపంలో గల సంత సేవాలాల్ మహారాజ్ సేవాలాల్ గట్టు ఆధ్వర్యంలో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సోదరులు ఆయన సేవాలాల్ బోధనల వల్ల అజ్ఞానపు చీకటి నుండి వెలుగు వైపు పయనం సాగించాలన్నారు. ప్రకృతిని ఆరాధించి జీవహింస నుండి గిరిజనులు దూరం చేసి గోవులను అక్కున చేర్చుకొని వ్యవసాయాన్ని మార్గంగా చేసుకొని ఎదగడం, విద్యని నమ్ముకొని ప్రతిభావంతులుగా ఎదగడం ఆయన గొప్పతనం గా గిరిజనులు భావిస్తూ ముందుకు వెళుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,



గడ్డం బాలకృష్ణ గౌడ్ సర్పంచ్ ధరావత్ గోపీనాయక్, ధరావత్ చంద్రభాను నాయక్, శ్రీను, రాజేందర్ నాయక్, బానోత్ కవి నాయక్, సతీష్ నాయక్, బానోత్ శ్రీకాంత్ నాయక్, మేకల నరసింహ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గుర్రాల దండి, రాముని గుండ్ల తండ గ్రామంలో నిర్వహించిన సద్గురు సంత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, పిట్టల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఓటర్లు కాంగ్రెస్ పక్షాన నిలిచారు

**మోత్కూర్( రూరల్) ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలిచారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మునిసిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ఓటర్లు కాంగ్రెస్ పక్షాన నిలిచి మోత్కూరు మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ గిఫ్ట్ గా ఇచ్చారని తెలిపారు. బుజిరాపురం ఇండిపెండెంట్ అభ్యర్థి మొగుళ్ళ అనురాధ పార్టీలో చేర్చిన సందర్భంగా ప్రభాతవార్త తో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులే ఉండే వ్యక్తిని మున్సిపల్ చైర్మన్గా ఎన్నుకుంటామని వైస్ చైర్మన్ గా కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యను పరిష్కరించే వారిని మునిసిపల్ వైస్ చైర్మన్ గా బలపరుచుతామని తెలిపారు. పార్టీలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి తమకు ఎలాంటి అభిప్రాయ భేదాలు లేదనిపార్టీని ముందుకు తీసుకెళ్లడమే తమ ధ్యేయమని తెలిపారు. కావాలని కాంగ్రెస్లో వర్గ వివాదాలు సృష్టించి తారతమే భేదాలు సృష్టిస్తున్నారని అలాంటి ఉద్దేశాలు మాకు లేవని కలిసి కట్టుగా మోత్కూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నామని తెలిపారు.

# మోత్కూర్ మున్సిపల్పై కాంగ్రెస్ పట్టు

**మోత్కూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**




మోత్కూర్ మున్సిపాలిటీలో అధికార పగ్గాలు చేపట్టే దిశగా కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ చైర్మన్గా 6వ వార్డు కౌన్సిలర్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్గా 1వ వార్డు కౌన్సిలర్ పల్లెర్ల వెంకన్న పేర్లు ఖరారైనట్టు విశ్వసనీయ సమాచారం. సోమవారం జరగనున్న కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం అధికారికంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు.మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8 వార్డుల్లో ఘన విజయం సాధించింది. బీఆర్ఎస్ పార్టీ 3 వార్డుల్లో గెలవగా, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. అయితే 5వ వార్డు నుంచి గెలిచిన స్వతంత్ర కౌన్సిలర్ మొగుళ్ల అనురాధ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ బలం 9కి పెరిగింది. దీంతో మున్సిపల్ పాలనలో కాంగ్రెస్కు పూర్తి ఆధిపత్యం ఏర్పడింది.ఈసారి చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో 6వ వార్డు నుంచి గెలిచిన గడ్డం స్వప్న ప్రధాన పోటీదారుగా నిలిచారు. ఎమ్మెల్యే వర్గం గడ్డం స్వప్నకే చైర్మన్ పదవి ఇవ్వాలని పట్టుబట్టినట్టు తెలిసింది.వైస్ చైర్మన్ పదవి కోసం పల్లెర్ల వెంకన్న, బీసు శ్రీకాంత్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఎంపీ వర్గం నుంచి బీసు శ్రీకాంత్ పేరును ప్రతిపాదించగా, సామాజిక సమీకరణాల దృష్ట్యా పల్లెర్ల వెంకన్న పేరుపై పార్టీ నాయకత్వం మొగ్గు చూపినట్టు సమాచారం.మున్సిపాలిటీలో సామాజిక సమీకరణాల సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని చైర్మన్గా ఎస్సీ మహిళ అయిన గడ్డం స్వప్న, ఇతర సామాజిక వర్గాల నుంచి వైస్ చైర్మన్గా పల్లెర్ల వెంకన్నలను ఎంపిక చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. పార్టీ లోపల జరిగిన చర్చలు, బుజ్జగింపుల అనంతరం ఈ ఇద్దరి పేర్లపై ఏకాభిప్రాయం కుదిరినట్టు సమాచారం. నేడు ప్రమాణ స్వీకారం , అనంతరం ఎన్నిక..మున్సిపల్ కమిషనర్ ఇప్పటికే గెలుపొందిన కౌన్సిలర్లకు ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించిన ఫామ్2 పత్రాలను అందజేశారు. సోమవారం మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో తొలుత కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించి, అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. కాంగ్రెస్కు మెజార్టీ ఉండటంతో ఎన్నిక ప్రక్రియ లాంఛనప్రాయంగా మారనుంది.

# ఫుడ్ కోర్ట్ వ్యాపారస్తుడు అదృశ్యం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఈదుల గూడ చౌరస్తా వద్ద శ్రీ సాయి ఫుడ్ కోర్ట్ ను నిర్వహిస్తున్న వ్యాపారస్తుడు ఈనెల 12న అదృశ్యం అయ్యాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న వన్ టౌన్ సీఐ నాగభూషణరావు విచారణ చేపడుతున్నారు. అదృశ్యమైన వ్యక్తి వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ వనస్థలిపురం కు చెందిన వెనిగండ్ల సాయి కుమారి తనయుడు గత కొంతకాలంగా మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ చౌరస్తాలో శ్రీ సాయి ఫుడ్ కోర్ట్ ను నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 12న తన తల్లితో చివరిసారిగా ఫోన్ మాట్లాడిన గౌతమ్ ఫోను అనంతరం స్విచ్ఛాఫ్ రాగా అప్పటి నుంచి అతని ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు బంధువులు ఆచూకీ కోసం వెతుకుతున్నారు. గౌతమ్ కు ఆర్థిక సమస్యలు ఉండగా ఆ నేపథ్యంలోనే అదృశ్యమ

# రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**"సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: వేములవాడ మహా శివరాత్రి జాతర, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో ఈ నెల 16వ తేదీ నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అధికారులు వేములవాడ మహా శివరాత్రి జాతర, ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## శివ నామస్మరణంతో మార్మోగాయి శివాలయాలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

సిరిసిల్ల పట్టణంలోని శివాలయాలు శివనామస్మరణంతో మార్మోగాయి ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలలో తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరి అభిషేకాలు నిర్వహించారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాగారాలు నిర్వహించారు.

# పశువుల కొట్టం దగ్ధం

**గంభీరావుపేట, ప్రభాతవార్త**

:గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామానికి చెందిన పిట్ల బాలరాజుకు చెందిన పశువుల కొట్టం ఆదివారం దగ్ధమైంది. పెద్ద కాలువ సమీపంలోని బాలరాజు పశువుల కొట్టంలోని గడ్డివాము, ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది. అక్కడ ఉన్న రెండు దూడలకు మంటలు అంటుకోగా ఒక దూడ ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం. పశువుల కొట్టం దగ్ధంతో జరిగిన నష్టానికి ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించాల్సిందిగా బాధితుడు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దామెర మండల కేంద్రంలో ఘనంగా శివరాత్రి పూజలు దామేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు

**దామెర ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త ):**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దామెర మండల కేంద్రంలోనీ శివాలయంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి భక్తులతో కలిసి అభిషేకం, అర్చనలు చేసి ప్రజలందరూ శాంతి,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.

# సింగారం ఎస్సీ కాలనీలో అన్నదానం

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 15 ప్రభాత వార్త.**



మండలంలో సింగారం గ్రామపంచాయతీ ఎస్సీ వాడలో టిఆర్ఎస్ నాయకుడు సప్పిడి ఝాన్సీ పురుషోత్తం రెడ్డి టెంట్ హౌస్ గ్రామానికి ఉచితంగా దానం చేసి అనంతరం అన్నదా నం నిర్వహించారు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లాల రాములు శ్రీహరి , వెంకట్ రెడ్డి పల్చం శ్రీరాములు సిద్ధులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# భట్టుగూడెం రామాలయం నూతన కమిటీ ౘెర్మన్ గా అంబటి ప్రవీణ్ రెడ్డి

**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



:మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని రామాలయం దేవస్థానానికి ఆదివారం సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.చైర్మన్ అంబటి ప్రవీణ్ రెడ్డి, వైస్ చైర్మన్ దాసమోని వెంకటేష్, జనరల్ సెక్రటరీ దుంప శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాదేవి సాయి, ట్రెజరర్ రాసాల పోచయ్య,కోట్రెజరర్: నర్ర మారయ్య, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు బాత్క మధు, మేకల ఉపేందర్ యాదవ్, కోరే శ్రీనివాస్ తోపాటు 16 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ౘెర్మన్ అంబటి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రామాలయం అభివృద్ధికి కృషి చేస్తూ శ్రీరామనవమి జాతరను గ్రామ పెద్దలు, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ఘనంగా నిర్వహించడంతో పాటు, దేవాలయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండలంలో ఆదివారము శివనామస్మరణ మార్మోగింది. మండలంలోని పలు గ్రామాలలోని శివాలయాలకు ఉదయం నుండే భక్తులు తరలివచ్చి అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు జంగం విద్యాసాగర్, గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారశర్మ లు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా స్థానిక రామాలయం సమీపంలోని బ్రహ్మసూత్ర శివాలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు లింగోద్భవ సమయంలో శివునికి అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలలో పాల్గొని జాగారం నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో గోరంటాల వాసి మృతి

**గంభీరావుపేట,ప్రభాతవార్త:**

మహా శివరాత్రి పర్వదినం విషాదం చోటు చేసుకుంది. ఎల్లారెడ్డిపేట మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన రాజయ్య ఆదివారం మృతి చెందాడు. రాజయ్య సైకిల్ పై వస్తుండగా కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుండి వచ్చి సైకిల్ ను ఢీ కొట్టింది. బస్సు ఢీకొట్టడంతో సైకిల్ పై ఉన్న రాజయ్య తలకు తీవ్ర గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. జరిగిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండల పరిధి కావడంతో ఆ ప్రాంత పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## బంజార జాతిని సన్మార్గంలో నడిపిన మహానీయుడు సేవాలాల్




**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
బంజార జాతిని ఐక్యం చేసి సన్మార్గంలో నడిపిన మహానీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, సంత్ శ్రీ సేవాల్ లాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ లానావత్ పాండు నాయక్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బంజార్ భవన్ లో కోకన్వీనర్ గుగులోతు నాగు నాయక్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నాడు సంచార జీవనం కొనసాగిస్తున్న లంబాడీలను గిరిజనుల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ హింస, మద్యపానం, ధూమపానం వంటి వాటిని వీడి ప్రతీ ఒక్కరికి హింధూధర్మం గురించి చెప్పి వారిని చైతన్యం చేశారని చెప్పారు. బ్రిటిష్, ముస్లిం పాలకులు నాడు లంబాడీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న తరుణంలో వారికి వ్యతిరేకంగా ఆయన ఎన్నో ఉద్యమాలను నిర్వహించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించ సెలవుదినంగా ప్రకటించినట్లు గుర్తు చేశారు. పాలకులు లంబాడీలను విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రత్యేక కార్యచరణ తీసుకోవాలని వారు కోరారు. ఇప్పటికైన లంబాడీలు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకునేందుకు ముందుకు సాగాలన్నారు. లంబాడీల సహకారంతో జిల్లా కేంద్రంలో నిర్మాణం చేపట్టిన ఈ బంజార భవన్ పూర్తి నిర్మాణాన్ని ముందుకు సాగించేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అంతకు ముందు సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్ కు ప్రత్యేక నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి లంబాడీలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు నాయక్, డిప్యూటి తహసీల్దార్ ఎల్ లావణ్య, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కౌన్సిలర్లు, రాజకీయ పార్టీల నాయకులు, బంజార ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ తండాల నుండి వచ్చిన బంజారలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ఆదివారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహాశివరాత్రి సందర్భంగా పరమ శివునికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.రాత్రి లింగోద్భవ కాలం నందు మహా అభిషేకం,అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణంను వైభవంగా జరిపించనున్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ మాట్లాడుతూ మూడు రోజులపాటు మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.నేడు రుద్ర హోమం, కలశ ఉద్వాసన, బలిహరణ, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ, విశేషమైన అభిషేకాలు, పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అనంతుల సందీప్, అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, పెద్దిరెడ్డి భరత్, సిహెచ్.వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు



**తిరుమలగిరి ఫిబ్రవరి 15, 15, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని వివిధ మండలాలలో శివాలయాలు మరియు ఆలయాలలో ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పరమశివుని దర్శనానికిభక్తులు భారీగా తరలివచ్చారు. తిరుమలగిరి మండలంలోని జలాల్పురం గుండెపురి తిరుమలగిరి పాత గ్రామంలో మరియు గణేష్ ని ఆలయాలలో స్వామివారి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఆలయాల వద్ద చేశారని వారు తెలిపారు.మహా శివరాత్రి పర్వదినాన శివపార్వతుల కళ్యాణంను వైభవంగా నిర్వహించారు తెలిపారు.పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు.భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లతో పాటు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో గణేష్ ని ఆలయాల వద్ద శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు వ్యాపారస్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగానంద లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు ముగింపు

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)



:అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ     ్మనరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ఆదివారం తో విజయవంతంగా పూర్తి అయ్యాయి. అనంతరం సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను భక్తుల నూతనోత్సాహంతో, బాజా బజంత్రాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి జాజిరెడ్డిగూడెం దేవాలయానికి చేర్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లకి సేవలో భాగమయ్యారు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



జిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 16 (ప్రభాత వార్త):
మహిళా సమభావన సహకార సంఘాల ద్వారా అందుతున్న నిధులను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ఆకాంక్షి     ంచారు. ఆదివారం రామన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహిళా సమభావన సంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామంలో సంఘబంధం బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని, సంఘాల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని సూచించారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తవిటి సైదులు, ముఢావత్ స్రవంతి, సీసీ, వీఓ సరిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ ధర్మభిక్షం గౌడ్ జయంతి వేడుకలు



**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 15 ప్రభాత వార్త** .
మాజీ పార్లమెంట్ సభ్యులు, కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ 104 వ జయంతి సందర్భంగా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద ఆయన విగ్రహానికి సర్పంచ్ బీసు ధనలక్ష్మి     ్మ చందర్ గౌడ్పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ బిక్షం గారు తెలంగాణలోని పేద ప్రజల కోసం మరియు గీత కార్మికులకు హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, గనగాని మల్లేష్ గౌడ్, గుండెగాని ఐలయ్య, నాతి రాజు, రంగ సత్యనారాయణ, లోడి శ్రీను పొన్నగాని జహంగీర్,బొడిగె వెంకన్న,పోతగాని మల్లేష్,రంగ స్వామి, పంజాల కృష్ణమూర్తి, శిగ శ్రీను,మాధ సత్తయ్య,రంగ వెంకన్న,బూడిద రాజు, నర్సయ్య, లోడి రవి, పరకాల వెంకటయ్య, చెరుకు శీను, బబ్బురి శివలింగం, రంగ శ్రీను,చెరుకు విష్ణు, బూడిద శేఖర్,రాగటి మచ్చగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాండెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో వీధి లైట్స్ అందజేత

**రామన్నపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవామ్తండలంలోని**
మునిపంపుల గ్రామ పరిధిలోని బోటిమిది గూడెంలో డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో 12 వీధి దీపాలు 2 గడియారలు, విద్యార్థినీ విద్యార్థులకు సరిపడా జనరల్ నాలెడ్జి బుక్స్ ను ఆదివారం గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం చేతుల మీదుగా గ్రామస్తులకి అందజేశారు.డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ఏడవెల్లి నరేష్ మాట్లాడుతూ బోటిమిది గూడెం అభివృద్ధి కోసం మా కమిటీ సభ్యులం శాయ శక్తుల పనిచేస్తామని, గూడెం డెవలప్మెంట్ మా కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, 9 వ వార్డు సభ్యులు మేకల జలేందర్, గ్రామ మాజీ సర్పంచులు డోగిపర్తి జానకి రాములు , కట్ట యాదయ్య , కునూర్ రవికుమార్, డెవలప్మెంట్ కమిటీ కార్యదర్శి తెల్కపల్లి గిరి , సహాయ కార్యదర్శి అదొండా హరినాథ్,ఉపాధ్యక్షులు కోమిరే ప్రశాంత్ , గ్రామస్తులు మామిండ్ల నాగార్జున ,ఏడవెల్లి పెద్దబిక్షం , కోమిరే తిరుమలేష్ ,తోలుపునూరి చంద్రశేఖర్ ,నిమ్మల కిరణ్, ఏడవెల్లి మత్స్యగిరి, మేకల కుమార్,తెల్కపల్లి వెంకటేష్, శిరీషాలా స్వామి,రావుల నరేష్, శిరీషాలా కళ్యాణ్,అదొండా శివశంకర్, కోమిరే ప్రవీణ్, కోమిరే శ్రీజన్, పీట్ల రాకేష్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మ నరసింహా స్వామి అఖండ జ్యోతిని ప్రారంభించిన ఎంపీ చామ



**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**
:శ్రీ లక్ష్మీ     ్మనరసింహస్వామి 32వ అఖండ జ్యోతి పాదయాత్రను ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ బర్కత్ పుర నుండి ప్రారంభమై యాదగిరి లక్ష్మీ     ్మనరసింహస్వామికి చేరుకునే అఖండ జ్యోతి యాత్ర చేరుకున్న తరువాత శ్రీ లక్ష్మీ     ్మనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మొదలు అవుతాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, అఖండ జ్యోతి యాత్ర కమిటీ ఉపాధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.